ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త


గురువారం 07, సెప్టెంబర్ 2023 — 16 పేజీలు


## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





వివరాలు లోపలి పేజీల్లో...



# బీఆర్ఎస్‌లో.. దిద్దుబాటు చర్యలు..!

- అసమ్మతి నేతలను బుజ్జగించే పనిలో అధిష్టానం
- బాలసాని నియోజకవర్గ ఇంచార్జ్ పదవిపై సందిగ్ధం
- నేడో.. రేపో సమస్యకు తెర ..?
- అభ్యర్థి గెలుపే ధ్యేయంగా సమన్వయంతో పనిచేయాలని అధిష్టానం హుకుం
- ఇది మా కుటుంబ సమస్య .. మేమే పరిష్కరించుకుంటాం : డా.తెల్లం

**భద్రాచలం, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు అన్ని రాజకీయ పార్టీలకన్నా ముందుగా సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల జాబితాను విడుదల చేసి సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. అయితే భద్రాచలం నియోజకవర్గంలో విచిత్రంగా బీఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వెళ్ళి కొద్ది రోజుల వ్యవధిలోనే వెనుతిరిగి సొంత గూటికి చేరుకున్న డా.తెల్లం వెంకట్రావుకు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించారు. నియోజక వర్గంలో సౌమ్యుడి గాను, నిజాయతీ పరుడిగాను, ప్రముఖ వైద్యుడిగాను పేరుండి గత మూడు పర్యాయాలు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూడడం తో ప్రజల్లో కూడా వెంకట్రావును సానుభూతి కలిగి ఉన్నాడని వివిధ సర్వేల ద్వారా అధిష్టానం తెలుకుంది. వెంకట్రావుకు భద్రాచలం నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్దిగా బరిలో ఉంచితే సునాయాసంగా విజయం సాధించవచ్చునని భావించిన ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ నియోజకవర్గం నుండి డా.తెల్లం వెంకట్రావు పేరును ప్రకటించారు. అయితే ఈయనతో పాటు ఎన్నికల సమయంలో దగ్గరుండి ఎటువంటి పొరపాట్లు జరగకుండా గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావుకు బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం.

2 లో..




# నూతన రైల్వే లైన్‌లకు రైల్వే శాఖ పచ్చజెండా

**కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** భారతరైల్వే మంత్రిత్వ శాఖ రైళ్ల అనుసంధానాన్ని బలోపేతం చేసేందుకు ప్రత్యేక దృష్టిని సారించి తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 కొత్త రైల్వే లైన్లకు ఫైనల్ లొకేషనల్ సర్వే (ఎఫ్ఎల్ఎస్)కు నిధులను మంజూరు చేసింది. నేలకొండపల్లి, కోదాడ, హుజూర్‌నగర్ లాంటి ముఖ్యమైన మూడు నెట్‌వర్క్‌లతో అనుసంధానం కానుంది. భద్రాచలం - మల్కాన్‌గిరి (అంచనా వ్యయం రూ.3592 కోట్లు), డోర్నకల్ - మిర్యాలగూడెం (అంచనా వ్యయం రూ.2160 కోట్లు), కొత్తగూడెం - కిరణ్‌డోల్ (అంచనా వ్యయం రూ.3240 కోట్లు)వరకు కొత్త రైల్వే లైన్‌కు సౌత్ సెంట్రల్ రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి సీహెచ్ రాకేష్ ఒక ప్రకటనలో వెల్లడించారు. భద్రాచలం నుంచి మల్కాన్‌గిరి వరకు రైల్వేలైన్‌కు ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తి అయిందని చెప్పారు. నూతన రైల్వేలైన్, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రాప్లింగ్ కోసం మరో 11 ప్రాజెక్టులకు ఎఫ్ఎల్ఎస్ మంజూరయ్యాయి. కొత్తగూడెం - కిరణ్‌డూల్ నూతన రైల్వేలైన్ 180 కిలో మీటర్లు, భద్రాచలం (పాండురంగాపురం) - మల్కాన్‌గిరి (జునాగడ్) వరకు నూతన రైల్వే లైన్ 186 కిలోమీటర్లు, డోర్నకల్ - మిర్యాలగూడెం వరకు నూతన రైల్వే లైన్ల నిర్మాణాలు జరగనున్నాయి.



# ప్రముఖ కవి జయరాజ్‌కు కాళోజీ అవార్డు

**ప్రభాతవార్త, ఖమ్మం :** పద్మ విభూషణ్ ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు పేరు మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రకటించే కాళోజీ నారాయణరావు అవార్డు 2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్‌కు దక్కింది. సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లో చేసిన కృషిని గుర్తిస్తూ ప్రతి యేటా అందించే కాళోజీ అవార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫారసుల మేరకు సీఎం కేసీఆర్ జయరాజ్‌ను ఎంపిక చేశారు.

2 లో..

## ఏజెన్సీ ప్రాంత ప్రజలకు.. తప్పని తిప్పలు

- 8 గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు
- స్పందించని అధికార యంత్రాంగం
- బంగారు తెలంగాణలోను జడ్డీ కట్టి మృతదేహాలు తరలింపు
- ప్రభుత్వ విప్ సొంత మండలంలోనే దీన పరిస్థితి



2 లో..



16వ పేజీలో...

## సైబర్ నేరాల కట్టడికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ విభాగం

పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఏన్కూర్ మండలంలో దుర్ఘటన

2లో...

# బీఆర్ఎస్‌లో దిద్దుబాటు చర్యలు ..!

**(మొదటి పేజీ తరువాయి..)**

అప్పటి వరకు నియోజకవర్గ ఇంచార్జ్‌గా అన్ని తానై పార్టీని ఏకతాటిపై నడుపుతున్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణను అవమానపరిచినట్లుగా భావించి నియోజకవర్గంలోనే 5 మండలాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటు అనేకమంది సీనియర్ నాయకులు, కార్యకర్తలు తిరుగుబాటు బాహుటా ఎగురవేసి చర్ల మండలానికి చెందిన మార్కెట్ కమిటీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్యకు అసెంబ్లీ టిక్కెట్ కేటాయించాలని అనేక పర్యాయాలు జిల్లా అధ్యక్షుడిని, జిల్లా మంత్రితో పాటు హైద్రాబాద్‌లోని వివిధ మంత్రులకు కలిసి వినతిపత్రం సమర్పించారు. కానీ ఒక్కసారి అన్ని సర్వేల ఆధారంగా అధినాయకుడు తీసుకున్న నిర్ణయంలో మార్పు ఉండదని అందరూ కలిసి సమన్వయంతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా పనిచేయాలని సూచించినట్లు సమాచారం. ఈ అసమ్మతి సభ్యుల ఆవేదనకు తోడు అభ్యర్థిత్వం ఖాయం చేసుకుని భద్రాచలం చేరుకున్న డా.తెల్లం వెంకట్రావు వీరి ఎవ్వరిని సంప్రదించకుండా తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన సమయంలో ప్రారంభించిన పార్టీ కార్యాలయాన్ని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంగా మార్చుకోవడంపై మరింత సమస్యకు ఆద్యం పోసినట్లు అయ్యింది. అంతేకాకుండా బీసీ బంధు రుణాల చెక్కుల పంపిణీ సమయంలోను, బీఆర్ఎస్ పార్టీలో ప్రజల చేరిక సమయంలోను అసంతృప్తి వాదులు ఎవ్వరూ కనిపించకపోవడం నియోజకవర్గ వారీగా చర్చనీయాంశంగా మారింది.

**–అసమ్మతి నేతలను బుజ్జగించే పనిలో అధిష్టానం**

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అంతర్గత కలహాలను, అలకలను నిశితంగా పరిశీలిస్తున్న అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌రావులు బూర్గంపహాడ్ మండలంలో సమావేశమై నియోజకవర్గ సంబంధించిన ముఖ్యనాయకులను ఆహ్వానించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు ఈ సమావేశానకు దూరంగా ఉన్నట్లు సమాచారం. ఈ నెల 8వ తారీఖున ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌ను బాలసాని లక్ష్మీనారాయణ కలిసిన తరువాత తమ నిర్ణయం తెలియజేస్తామన్నట్లుగా సమాచారం. ఏది ఏమైనా హరీష్‌రావు, కేటీఆర్‌ల ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నియోజకవర్గంలో గెలిపించి తీరుతామని చర్చిస్తున్నట్లు సమాచారం.

**–బాలసాని నియోజకవర్గ ఇంచార్జ్ పదవిపై జరుగుతున్న సందిగ్ధం**

బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అసెంబ్లీ అభ్యర్థుల పేర్లు ప్రకటన చేసే రెండు రోజుల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి అనూహ్యంగా బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పుకుని భద్రాచలం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా సీటు దక్కించుకున్న డా.తెల్లం వెంకట్రావుపై తిరుగుబాటు బాహుటా ఎగురవేసినా అసమ్మతి వాదులందరూ చిన్న చిన్నగా వారి ఆలోచనలో మార్పులు కనిపిస్తున్నాయి. అయితే అసమ్మతివాదులుగా ఉన్న నియోజకవర్గంలోని 5 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు ముఖ్య అనుచరులు కోరేది ఒక్కటే .. బాలసాని లక్ష్మీనారాయణ మా నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్నట్లా ... లేనట్లా ..? అనేది ఖచ్చితంగా తేల్చాలని కోరుతున్నట్లు సమాచారం. ఆది నుండి పార్టీ కోసం పనిచేస్తూ రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌లో భద్రాచలం ఎమ్మెల్యే సీటు అత్యధిక మెజార్టీతో గెలిపించి మొట్టమొదటి సారిగా భద్రాచలం నుండి బహుమతిగా సీఎం కేసీఆర్‌కు అందించాలని ప్రణాళికాబద్ధంగా అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చిన బాలసాని భవితవ్యంపై ఎటువంటి నిర్ణయం తెలియజేయకుండా సందిగ్ధంలో ఉంచడం మంచిది కాదని అసంతృప్తి వాదులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే బాలసానిని నియోజకవర్గ ఇంచార్జ్‌గా కొనసాగిస్తూ ఒక ప్రకటన చేస్తే పార్టీ కోసం, పార్టీ అభ్యర్థి కోసం అహర్నిశలు కష్టపడి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అధిష్టానం వద్ద తెలియజేసినట్లు సమాచారం.

**–నేడో.. రేపో సమస్యకు తెర ..?**

భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న అసమ్మతివాదుల సమస్యలకు పరిష్కార మార్గం చూపించి తక్షణమే పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా ఒక్కతాటిపై వచ్చి పనిచేయాలని అధిష్టానం ఆదేశాల మేరకు బుధవారం రేగా కాంతారావు, తాత మధు వంటి నాయకులు సంప్రదింపులు మొదలుపెట్టారు. అయితే ఈ చర్చల్లో కొంత సానుకూలత వచ్చినా రాకపోయినా .. నేడో .. రేపో .. జిల్లా మంత్రి గానీ, మంత్రి హరీష్‌రావు కానీ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో సమస్యలకు పరిష్కారం చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే అసమ్మతివాదులు కూడా సమస్యను తెగే వరకు లాగకూడదని అధిష్టానం నిర్ణయమే శిరోధార్యమని, అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేసే ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుని తీరాలని అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

**–ఇది మా కుటుంబ సమస్య .. మేమే పరిష్కరించుకుంటాం ..డా.తెల్లం**



భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ .. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో వచ్చిన చిన్న చిన్న సమస్యలు టీ కప్పులో తుఫాన్ లాంటి వని, ఇది మా కుటుంబ సమస్య, మేమే పరిష్కరించుకుంటాం అని అన్నారు. చిన్న చిన్న అపోహలు ఉన్న మాట వాస్తవమేనని, వాటిని మా అధిష్టానం నివృత్తి చేస్తుందని, మేమంతా కలిసి కట్టుగా పనిచేస్తాం, అందరికి కలుపుకుని గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం అని అన్నారు. ఏది ఏమైనా రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ నియోజకవర్గంలో ప్రజలకు చేసిన అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాల పట్ల సంతృప్తిగా ఉన్నారని, కేసిఆర్‌నే ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని రాబోయే ఎలక్షన్‌లో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధిస్తుందని అన్నారు. ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా భద్రాచలంకు కేసిఆర్‌కు ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేసి తీరుతామని అన్నారు. ఇంతకాలం భద్రాచలంలో ప్రతిపక్ష పార్టీలను గెలిపిస్తూ వచ్చారు .. ఒక్కసారి అధికార పక్ష పార్టీ అభ్యర్థిని గెలిపించండి ... నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షించండని అని కోరారు. భద్రాచలం అభివృద్ధి నిరోధకుల మాటలు వినవద్దని, మరలా మోసపోవద్దని హితవు పలికారు.

# వర్షాకాలం వస్తే ఏజెన్సీ ప్రాంత ప్రజలకు తప్పని తిప్పలు

**కరకగూడెం,ప్రభాతవార్త:**

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చిరుమళ్ల పంచాయతీ రాయణపేట గ్రామానికి చెందిన కొమురం లక్ష్మి (50) అనారోగ్యంతో మృతిచెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఆమె కుటుంబసభ్యులు తెలిపిన సమాచారం మేరకు కొమురం లక్ష్మీ గత కొద్ది కాలంగా అనారోగ్యం పాలైందని, ఆమెను మెరుగైన వైద్యం కొరకు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించామని, అక్కడ వైద్యం పొందుతూ బుధవారం ఉదయం తెల్లవారుజామున మృతిచెందినట్లు తెలియజేశారు. మృతురాలిని అంబులెన్స్ ద్వారా కరకగూడెం మండలంలోని పెదవాగు వరకు తీసుకువచ్చారు. అక్కడ నుండి రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ డ్రైవర్ మృతదేహాన్ని అక్కడకు దించి వెళ్లిపోయాడు. కుటుంబసభ్యులు ఏమి చేయాలో తోచని పరిస్థితుల్లో మంచాన్ని జడ్డీగా కట్టుకుని జడ్డీపై మృతదేహాన్ని పెట్టి భుజాలపై మోసుకుంటూ పెదవాగు నీటిప్రవాహాన్ని దాటి ఒడ్డుకు చేరుకున్నారు. అక్కడ నుండి ట్రాక్టర్ సహాయంతో స్వగ్రామమైన రాయణపేట తరలించి దహన సంస్కారాలు జరిపినట్లు తెలిపారు. వర్షాకాలం వచ్చిందంటే ఏజెన్సీ ప్రాంతంలో వాగులు, వంకలు పొంగడం, నేటికి బంగారు తెలంగాణలో సరైన రహదారి మార్గాలు లేకపోవడంతో వైద్యసౌకర్యాల కోసం గిరిజనుల్లో అనాధిగా వస్తున్న జడ్డి పట్టుకుని నేటికి కొనసాగిస్తూనే ఉన్నారు. ఎంతో అభివృద్ధి సాధించామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వాలు ఇటువంటి పరిస్థితులను చూసి సిగ్గు తెచ్చుకోవాలని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**–స్పందించని అధికార యంత్రాంగం**

నేటికి గిరిజన గ్రామాల్లో వారు పుట్టాలంటే డోలి కట్టాలి..వారు చనిపోతే మోయడానికి డోలి కట్టాలి..ప్రాణం మీదకు వచ్చి బ్రతికి బట్టకట్టాలన్నా..అష్టకష్టాలు పడాలి.. నెలరోజులుగా ఇదే దుస్థితి. తాజాగా వక్తి చనిపోతే మంచమే ఆధారమైంది. ఓ మహిళ చనిపోవడంతో రహదారి సౌకర్యం లేక మృతదేహాన్ని మంచంపై తీసుకెళ్లిన దుస్థితి.ఈ హృదయ విదారకర ఘటన బుధవారం కరకగూడెం మండలంలో చోటు చేసుకుంది.మనిషి బ్రతికి నంత కాలం ఎక్కడైనా ఏదోలా బతికేయొచ్చు కానీ ఆదే మనిషి చనిపోతే అంతిమ సంస్కారాలకైనా ఖచ్చితంగా కొంత ప్రదేశం కావాలి అలాంటిది ఊరికి ఉత్తరానే ఉండాలి.. ఇటువంటి పరిస్థితులకు కారణమైన అధికారుల తీరుపై ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జూలై నెలలో కనివిని ఎరుగని రీతిలో సంభవించిన వర్షాలకు కరకగూడెం, చిరుమళ్ళ మధ్యలో పెదవాగు బ్రిడ్జి వద్ద రోడ్డుకు కోతకు గురైంది. ఆ సమయంలో వంతెన అవతలి వైపున ఉన్న 8 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సంఘటన జరిగిన దారిదాపు రెండు నెలలు కావస్తున్నా నేటికి అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయకపోవడంతో గ్రామస్తులు ప్రజావసరాలు వైద్యం నిమిత్తం వాగు దాటి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని మండల కేంద్రమైన కరకగూడెం వస్తున్నారు. ఇటువంటి ధీన పరిస్థితి చూసైనా అభివృద్ధే మంత్రంగా పనిచేస్తున్న ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు సైతం స్పందించకపోవడం గమనార్హం. బుధవారం జరిగిన సంఘటనపై తక్షణమే స్థానిక శాసనసభ్యులైన రేగా కాంతారావు స్పందించి రోడ్డు మార్గాన్ని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని 8 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రముఖ కవి జయరాజ్‌కు కాళోజీ అవార్డు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ నెల 9న శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాల సందర్భం గా నిర్వహించే అధికార కార్యక్రమంలో జయరాజ్‌కు కాళోజీ అవార్డును అందజేయనున్నారు. ఈ అవార్డు ద్వారా 1,01,116 నగదు రివార్డును, జ్ఞాపికను అందించి శాలువాతో సత్కరించనున్నారు. ఉమ్మడి వరంగల్, నేటి మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలు అధిగమించి కవిగా ఏరు తెచ్చుకున్నారు. పేద దళిత కుటుంబానికి చెందిన జయరాజ్ వివక్ష లేని సమ సమాజం కోసం తన సాహిత్యాన్ని సృజించారు. బుద్ధుని బోధనలకు ప్రభావితమై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచనలతో స్ఫూరినత పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పల్లె పల్లెనా తిరుగుతూ తన ఆట, పాట, గానం ద్వారా ప్రజల్లో తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ భావాజాలాన్ని రగిలించిన ప్రజాకవిగా జయరాజ్ కృషి చేశారు. ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రచించారు. మనిషికి, ప్రకృతికి ఉన్న అవినాభావ సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు. ఈ మేరకు వారు ముద్రించిన పలు పుస్తకాలు ప్రజాధరణ పొందాయి.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త, ఏన్కూర్**

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందిన ఘటన బుధవారం రాత్రి మండల పరిధిలోని హిమామ్‌నగర్ గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం నుండి తల్లాడ వైపు వెళ్తున్న బొలెరో వాహనం అదే సమయంలో ఏన్కూర్ నుండి కొత్తగూడెం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని అతివేగంతో ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ముడిగం సాంబయ్య(28), పూనెం వంశీ(23) అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

ఓటు ప్రాధాన్యత అందరికీ తెలిసేలా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ అన్నారు. బుధవారం ఐటీ హెబ్‌యు బిలో ఉద్యోగులందరితో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో ఐటీ హబ్‌లోని ఉద్యోగులతో మాట్లాడి అక్కడ వారందరికీ ఓటు హక్కు ప్రాముఖ్యతని వివరించి అక్కడ ఉన్న వారందరూ ఓటు హక్కు కలిగి ఉన్నారా లేదా అని పరిశీలించి, లేని వారిని నమోదు చేసుకో వాలని అని అన్నారు. అలాగే ఓటర్ హెల్ప్ లైన్ యాప్ గురించి అక్కడి వారికి వివరించి ఏ



ప్రదేశం నుంచి వచ్చిన వారైనా వారి అడ్రస్ చేంజ్ చేసుకున్న వాళ్లు చేంజ్ అయిందా లేదా అనేది తెలుసుకోవడానికి ఓటు ఉందా లేదా అనేది చెక్ చేసుకోవడానికి వారు ఓటు ఏ ప్రదేశంలో ఉందని చెక్ చేసుకోవటానికి కూడా ఈ యాప్ ఉపయోగపడుతుందని అన్నారు. అంతే ఎవరి ఓటు ఉందా లేదా అనేది చెక్ చేసుకోవడానికి ఈ యాప్ ఉపయోగప డుతుందని చెప్పారు. ప్రతి ఒక్కళ్ల ఈ యాప్ డౌన్లోడ్ చేసుకొని తమ ఓటు హక్కుని చెక్ చేసుకోవాల్సిందిగా చెప్పి, ఓటు డిలీట్ అయిన వాళ్లు మళ్లీ అప్లై చేసుకునే ఛాన్స్ ఉంటుందని చెప్పారు.



# అడిషనల్ డిసిపి (లా అండ్ ఆర్డర్)గా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్ రావు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్‌గా కేఆర్‌కే.ప్రసాద్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా ఇటీవల జారీ చేసిన ఉత్తర్వులు నేపథ్యంలో నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ బాధ్యతలు నిర్వహిస్తున్న కేఆర్‌కే ప్రసాదరావు ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ఆరోపించారు. బుధవారం జమ్మికుంట సిపిఎం కమిటి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 1 నుండి ఏడు వరకు దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు అఖిలభారత కమిటి పిలుపు మేరకు జిల్లాలో 6, 7 తేదిల్లో మండల కేంద్రాలలో ధర్నాలు, 8న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిత్యావసర ధరలు పెరిగిపోయయాని, ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువకులు ఆశగా ఎదురు చూస్తున్నారని, ఉపాధీ హామీ పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమవుతున్నాయన్నారు. కార్పొ రేట్లకు, పెట్టుబడిదారులకు లక్షల కోట్లు రూపాయల రాయితీలు ఇస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో 16 లక్షల మంది కౌలు రైతులకు 2011 చట్టం ప్రకారం రుణ అర్హత కార్డులు ఇచ్చి రుణమాఫీతో పాటు వడ్డీ కూడా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. పేదల పైన వేసిన పన్నుల భారాన్ని తగ్గించి కార్పొరేట్ సంస్థలపై ఆదాయ పన్నులు 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధీ హామీ పనులకు కేటాయింపులను మూడు రేట్లు పెంచాలని, విద్యా, వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించాలని, ఖాళీ ఉద్యోగాలు భర్తీ చేయాలని, పై డిమాండ్ల సాధన కొరకు జిల్లా వ్యాప్తంగా జరిగే నిరసన ఉద్యమాల్లో జిల్లా ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, కమిటి సభ్యులు కొప్పుల శంకర్, జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, కన్నం సదానందం, నాయకులు రాజకుమారి, రావుల ఓదెలు, రాచపల్లి ఐలయ్య, మధునయ్య, భైరం సమ్మయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమం

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణలోని ప్రతీ ఇంటికి సంక్షేమం, ప్రతీ ముఖంలో ఆనందం నిండుతుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం యైటింక్లయిన్‌కాలనీ 19వ డివిజన్ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని అన్నారు. నియోజక వర్గంలోని ప్రజలందరికీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులుండాలని, ప్రజలం దరూసుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. రామగుండం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ గుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్



కుమార్, కార్పొరేటర్లు తాళ్ల అమృతమ్మ రాజయ్య, సాగంటి శంకర్, నాయకులు విజయ చంద్రశేఖర్, ముద్దసాని సంధ్యారెడ్డి తదితరులున్నారు.

# ఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షున్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మల్లవజ్జుల వంశీ, తెలంగాణ వికాస సమితి ఉపాధ్యక్షులు విజయానంద్ తల్లి అనసూయదేవి మృతి చెందగా, బుధవారం స్థానిక మార్కండేయకాలనీలో నివాసముంటున్న వారి ఇంటికి ప్రభుత్వ చీఫ్ విప్ బాల్క సుమన్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వెళ్లి పరామర్శించారు. అనసూయదేవి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారి వెంట రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, నాయకులు కౌశిక హరి, కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ ఉన్నారు.

# మద్ధతు తెలిపిన బిజెపి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ స్వర్ణకారులను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని చేస్తున్న నిరాహార దీక్ష బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్‌సోమారపు సత్యనారాయణ సూచనల మేరకు బిజెపి రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ కలిసి పూలదండలు వేసి మద్ధతు లెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ములుగురు వీరన్న, అందె రాజ్‌కుమార్, బాషబోయిన వాసు, బుంగ మహేష్, ధరణి సంజీవ్, సంపత్ పటేల్, దాసరి కిషోర్, నూనె శ్రీకాంత్, మామిడి వీరేశం తదితరులున్నారు.

# కార్మిక నాయకులకు డిమాండ్ల లేఖల అందజేత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో మైనింగ్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి గుర్తింపు యూనియన్, వేజ్‌బోర్డు కార్మిక సంఘాలకు చెందిన ఆర్జీ 2 డివిజన్ నాయకులకు సింగరేణి మైనింగ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఓసిపి 3 గని ఆవరణలో డిమాండ్స్ లేఖలను అందజేయడం జరిగింది. ఎంవిటిసిలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులను శిక్షకులుగా నియమించడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, అనారోగ్యంతో విధులకు అనర్హులుగా పేర్కొన్న సిబ్బందిని అదే హోదాలో సర్ఫేస్ విభాగాల్లో నియమించాలని, భూపాలపల్లి కెటికే మూడవ గని ప్రమాదానికి బాధ్యులుగా పేర్కొంటూ మైనింగ్ సిబ్బందిపై తీసుకున్న క్రమశిక్షణ చర్యలను ఉపసంహరించుకోవాలని, అండర్ గ్రౌండ్ అన్‌ఫిట్ కాబడిన మైనింగ్ సిబ్బందికి సర్ఫేస్ విభాగాల్లో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్, ఎఐటియుసి సిఐటియు, హెచ్ఎంఎస్, బిఎంఎస్, ఐఎన్‌టియుసి, సింగరేణి మైనింగ్ స్టాఫ్ నాయకులు ఐలి శ్రీనివాస్, జిగురు రవీందర్, ఉల్లి మొగిలి, దావు రమేష్, వడ్డెపల్లి కుమారస్వామి, సిహెచ్.ప్రసాద్, మాదాసి రామమూర్తి, అనిల్ కుమార్, బి.బాబు, ప్రసన్న కుమార్, సదన్న, శ్రీకాంత్, రాజేష్, మదన్మోహన్, మహేష్ తదితరులున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డలో కాట్ల రాజయ్య తల్లి కాట్ల రాజమల్లమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ముత్తారం గ్రామ సర్పంచ్ తూటి రజిత రఫీ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో అనుము సమ్మయ్య, మల్యాల శంకర్, అమ్ము వెంకటస్వామి, జక్కుల రమేష్, మల్యాల బాలయ్య, చల్ల సదయ్య, పార్నంది శ్రీను, ఎడవేన కమలాకర్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# అత్మహత్య చేసుకున్న గీత కార్మికుడు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామంలో బెజ్జారపు రమేష్ అర్థిక ఇబ్బందులతో బుధవారం ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. పెద్దూర్ గ్రామంలో విషాదం నింపింది. గీత వృత్తి పై అధారపడి జీవనం సాగిస్తున్న రమేష్ కొంత కాలంఆ అర్థిక ఇబ్బందులతో భాదపడుతున్నట్లు తెలిపారు. వృత్తి పరమైన సమస్యలతో పాటు అర్థిక ఇబ్బందుల పాలయ్యాడని నిమిత్తం జిల్లా అసుపత్రికి తరలించారు. మృతినికి భార్య బాలమణి, ఇద్దరూ కూతుర్లు ఉన్నరని అన్నారు. పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నారు.

# 18 ఏండ్లు నిండిన విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**- ఇల్లందకుంట తహాశీల్ధార్ పి. రాణి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



18 ఏండ్లు నిండిన విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఇల్లందకుంట తహాశీల్ధార్ పి. రాణి విద్యార్థులకు సూచించారు. జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఇల్లందకుంట తహాశీల్ధార్ పి. రాణి పాల్గొని మాట్లాడుతూ.... భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి ఎం. జయశంకర్, కళాశాల ప్రిన్సిపాల్ వి. వంశీకృష్ణ, కళాశాల డైరెక్టర్ సిహెచ్ శివ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయికృష్ణ, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన పర్శ రామస్వామి అనారోగ్యంతో బాధ పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా, 22,500 రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు అయ్యింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో చెక్కును బుధవారం లబ్ధిదారునికి అందజేశారు. కార్యక్రమంలో ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, గ్రామ యువజన శాఖ అధ్యక్షులు పందుల రాజ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలిపాక శంకర్, బగ్గని శ్రీను, ఇటుకల రమేష్, పర్శ ఓదెలు, సాయిలు, వెలుపుల సూరయ్య, రమేష్, జాగిరి సమ్మయ్య, అక్కపాక సతీష్, మార్త స్వామి, పన్నాల సురేష్, మేకల సతీష్, పెద్ది సమ్మయ్య, క్రరె సాంబయ్య, అక్కపాక సమ్మయ్య, దొమ్మటి రాజేందర్, బర్ల రఘుపతి, గోసుకుల సది, చొప్పరి సురేష్ తదితరులున్నారు.

# శ్యామల వెంకటరెడ్డి జీవితం నేటి తరానికి ఆదర్శం

-మిడియం బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి జీవితం నేటి తారానికి ఆదర్శమని, ప్రజా పోరాటాలు విస్తృతంగా నిర్వహించడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. శ్యామల వెంకటరెడ్డి 27వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వారు మాట్లాడుతూ.. ఉమ్మడి భద్రాచలం డివిజన్ ఉద్యమ నిర్మాణంలో కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి ఒకరు అని అన్నారు. భద్రాచలం డివిజన్ ఉద్యమంలో ఆయన ఓ ఆణిముత్యమని, కమ్యూనిస్టు యోధుడని వారు కొనియాడారు. రాజకీయంగా ఆయనను ఎదుర్కోలేని శత్రువులు రాడికల్ నక్సలైట్ గుండాలతో చేతులు కలిపి అత్యంత దారుణంగా హత్య చేశారని అన్నారు. నేటి పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి, ప్రజా పోరాటాలు నిర్వహించడమే అమర జీవి కామ్రేడ్ శ్యామల వెంకటరేడ్డికి మనము ఇచ్చే ఘన నివాళి అని వారు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, భుక్య రమేష్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, వై.వెంకట రామారావు, పి.సంతోష్‌కుమార్, నాదళ్ళ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు బి.కుసుమ, నాయకులు శ్యామల భాస్కర్‌రెడ్డి, సత్య, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యాలయంలో క్రాంతి విద్యా సంస్థల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ సోమరౌతు శ్రీనివాసరావు పాల్గొని, కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. కృష్ణాష్టమి వేడుకలు అనేవి భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరం తెలుసుకొనవలసినటువంటి ఎన్నో విషయాలను తెలుసుకోవచ్చునని, మంచి-చెడుల విచక్షణము, ధర్మానికి-అధర్మానికి మధ్య గల భేదాలను తెలుసుకోవడానికి జీవన సాఫల్యం అంతరార్థాన్ని గ్రహించడానికి శ్రీ కృష్ణుని యొక్క జీవన విధానం దోహదపడుతుందని అభిప్రాయ పడ్డారు. లోకం తీరు తెన్నులు జీవన సత్యాలు వంటి అనేకమైన సాంఘిక జీవనాన్ని గూర్చి శ్రీ కృష్ణుని జీవితం స్పష్టంగా తెలియజేస్తుందని, అందలి ధర్మ సూక్ష్మాలను గ్రహించి ప్రతి ఒక్కరు జీవితాన్ని సార్థకత చేసుకోవచ్చునని అన్నారు. శ్రీ కృష్ణ భగవానుడు భగవంతుడుగానే కాక రాజ నీతి శాస్త్ర కోవిదుడుగా, ధర్మ సూక్ష్మ ప్రభోదకుడిగాను ఆదర్శవంతమైన మార్గదర్శకుడిగాను గుర్తించాలని అభిప్రాయ పడ్డారు. ఈ వేడుకలలో విద్యార్థులు వివిధ సాంప్రదాయ వేషధారణలలో అలరించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన గోకులం వేడుకలలో శ్రీ కృష్ణ, గోపికల వేషధారులై విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టు వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్యామల వెంకటరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

చర్ల ప్రభాతవార్త:

కమ్యూనిస్టు ఉద్యమం కోసం శ్యామల వెంకటరెడ్డి చేసిన పోరాటాల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించడమే



ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి 27 వర్ధంతి సభ బుధవారం చర్లలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెంకటరెడ్డి రైతు వ్యవసాయ కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. ఆదివాసీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని గెలిపించడం ద్వారా అమరవీరులకు నివాళులర్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మచారి, మండల కార్యదర్శి కారం నరేష్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, నాయకులు తాళ్లూరు కృష్ణ, కొమరం కాంతారావు, పొడుపుగంటి సమ్మక్క, పామర్ బాలాజీ, బందెల చంటి, సారయ్య, భద్రకేళి, గద్దల రాణి, స్వరూప, వరలక్ష్మి శీపాల్గొన్నారు.

## జర్నలిజానికి సమాజంలో సముచిత స్థానం

భద్రాచలం ప్రభాతవార్త:



సమాజంలో జర్నలిజానికి సముచిత స్థానం ఉందని, ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు బి.వి.రమణారెడ్డి అన్నారు. ప్రపంచ జర్నలిస్టు దే సందర్భంగా బుధవారం నిర్వహించిన వేడుకల్లో కేక్ కట్ చేసి, జర్నలిస్టులకు సన్మానం చేసి, స్వీట్లు పంపిణీ అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీడిత జనులకు అక్షరమనే ఆయుధంతో అండగా నిలిచే జర్నలిస్టులు నిత్యం సమాజంలో మమేకమై ఉంటారన్నారు. జర్నలిజం విలువలని కాపాడుతూ మెరుగైన సమాజం కోసం మేముసైతం అంటూ విధులు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు పలువురికి ఆదర్శప్రాయులు అన్నారు. సీనియర్ జర్నలిస్టు కొండూరి రమేష్‌బాబుకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జాగు వెంకట వెంకటరత్నం, మొబగావు ఆనంద్‌కుమార్, సోమరౌతు శ్రీనివాసరావు, తోకల నాగేశ్వరరావు, దిలీప్‌కుమార్, యెర్రంశెట్టి కృష్ణ, పిల్లి రాజు, సత్యనారాయణ, బోనాల లక్ష్మీనరసింహనాయుడు, వెంకట్, సత్యానంద్, జ్ఞానానంద్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పరిధి లోని నాగినేని ప్రోలు గ్రామ పంచాయతీ గొమ్మూరు కాలనీలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారులు కృష్ణుని గోపిక వేషంలో అలరించారు. ఉదయం నుంచి కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం ఉట్టికొట్టే కార్యక్రమానికి బూర్గంపహాడ్ ఎస్ఐ రాజ్‌కుమార్, అదనపు ఎస్ఐ నాగ బిక్షలు హాజరయ్యారు. వారిని గొమ్మూరు కాలనీ యువత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులందరూ పాల్గొన్నారు.

### ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే ధర్నాను విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ 8వ తేదీన ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని సీపీయం పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీదర్‌లు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగోలు, డి.కొత్తగూడెం గ్రామంలో సీపీయం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 7న నిర్వహించే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని, ఆర్.ఎస్.ఎస్, బీజేపీ మతోన్మాదాన్ని వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు కారం బజార్, గంగోలు శాఖ కార్యదర్శి బిల్లపాటి రాజు, సుధాకర్, నాగేశ్వరరావు, రామకృష్ణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## శాస్త్రోక్తంగా శ్రీమద్భాగవత సప్తాహమహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీమద్భాగవత సప్తాహము మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ నెల 4 తేదీ నుండి 11వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో భాగంగా అర్చకస్వాములు బుధవారం చిత్రకూట మండలంలో ముందుగా బుధవారం ఉదయం 6 గంటల నుండి 7.30వరకు ఆరాధన, సేవాకాలం, మంగళాశాసనం, శాత్తుమొరై శాస్త్రోక్తంగా నిర్వహించారు. అదేవిధంగా 7.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గోపూజ, ఛతుఃస్థానార్చన, శ్రీమద్భాగవత దశమస్కంధ హోమము, 3వ స్కంధము 21వ అధ్యాయం నుండి 5వ స్కంధము 23వ అధ్యాయం వరకు పారాయణము ఉపన్యాసకులు శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆస్థాన స్థానాచార్యులు కే.ఈ.స్థలశాయి వివరింపజేశారు. అనంతరం నిత్యపూర్ణాహుతి, తీర్థ - ప్రసాద వినియోగం నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీమద్భాగవత ప్రవచనముల కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి 8 గంటల నుండి 8.15 నిమిషాల వరకు మంగళాశాసనము, తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్ అందజేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణానికి చెందిన బందెల షరీఫ్ చంద్ర ఆగష్టు 29వ తేదీన వర్షశాల నుండి భద్రాచలం వెళ్తుండగా మార్గమధ్యలో అతని సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. దీంతో దుమ్ముగూడెం పోలీసులకు సమాచారం అందించగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ వివరాలు అప్‌లోడ్ చేయగా దుమ్ముగూడెం పోలీసులు అట్టి ఫోన్‌ను రికవరీ చేశారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను బాధితుడు బందెల శరత్‌చంద్రకు దుమ్ముగూడెం ఎస్సై పోటు గణేష్ మొబైల్‌ఫోన్‌ను అతనికి బుధవారం అందించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం ఎస్సై మాట్లాడుతూ .. నూతనంగా అందుబాటులోకి వచ్చిన సీఈఐఆర్ సైట్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్‌ఫోన్ పూర్తి వివరాలను పొందుపరచాలని, తద్వారా వారి మొబైల్‌ను రికవరీ చేయడం సాధ్యపడుతుందని ప్రజలు ఈ సీఈఐఆర్ అప్లికేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బందెల శరత్‌చంద్ర పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్‌ను పాల్వంచలో రికవరీ చేశామని ఆయన తెలిపారు.

### రామారావుపేటలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రభుత్వ ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డా.ఈ.ఉషారాణి, డా.జ్యోతి ఆధ్వర్యంలో మండల పరిధిలోని రామారావుపేట గ్రామంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 67 మంది రోగులకు వివిధ రకాల వ్యాధులు, కీళ్ళనొప్పులు, గ్యాస్ట్రిక్ నొప్పులు, జ్వరం, చర్మవ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, నీరసం తదితర వ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్యం పట్ల డాక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీరభద్రరావు, ఈశ్వరి, ఆషా వర్కర్ సావిత్రి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

### -అవగాహన సదస్సులో తహశీల్దార్



మధిర, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

అర్హులైన ప్రతిఒక్క యువతీ యువకులు ఓటు హక్కుకు దరకాస్తు చేసుకోవడంతో ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మధిరలోని శ్రీనిధి డిగ్రీకళాశాలలో ఓటింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజాస్వామ్య విధానం అనుసరించడం ద్వారా దేశంలోని ప్రజలందరికి ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఉన్నదన్నారు. ఓటుహక్కు వజ్రాయుధంలాంటిదని దానిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశసమగ్రతకు భవిష్యత్‌కు అవసరమైన పరిపాలనను అందించేందుకు గాను యోగ్యులైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం వీలవుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాద్యతగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంఇవో వై.ప్రభాకర్ మాట్లాడుతూ యువతే దేశానికి భావిమార్గనిర్దేశకులన్నారు. భవిష్యత్ భారతావనికి నాయకత్వాన్ని అందించే బాద్యతలో యువతదే కీలకపాత్ర అన్నారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కును పొందడంతో పాటు వినియోగించుకోవాలని, ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ పోలింగ్‌లో పాల్గొనేందుకు దోహదపడాలని కోరారు. ఈకార్యక్రమంలో డిగ్రికళాశాల ప్రిన్సిపాల్ శర్మ, అధ్యాపకుడు రవికుమార్, సీనియర్ గణిత ఉపాధ్యాయుడు బూసాకోటేశ్వరరావు, మేడేపల్లిశ్రీనివాసరావులతో పాటు పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




## బయ్యారంలో పలుకుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక

### -సంక్షేమంతోనే కెసిఆర్ బాటలోకి 'లింగాల'



మధిర, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని బయ్యారం గ్రామానికి చెందిన పలుకుటుంబాలు బుధవారం జడ్పీఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ సమక్ష్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్నదన్నారు. బంగారుతెలంగాణ నిర్మాణంలో బాగంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమపథకాలు పారదర్శకంగా అన్నివర్గాలకు, అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. రాష్ట్రం కొనసాగుతున్న పాలన, అమలౌతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై ప్రజలు పెద్దఎత్తున సిఎం కెసిఆర్‌కు అండగా నిలుస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో కూడా బిఆర్ఎస్‌పార్టీకి మెజారిటీతో గెలిపించడంతో పాటు మరో మారు రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంతో పాటు మూడోసారి సిఎంగా కెసిఆర్ ఎన్నికకానున్నారన్నారు. ఈకార్యక్రమంలో గ్రామకమిటి నాయకులు, మండల, పట్టణ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు





మధిర, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీవేణుగోపాల స్వామి వారి అలయంలో బుధవారం జన్మాష్టమి వేడుకల్లో బాగంగా ప్రత్యేక పూజాకైంకర్యాలను నిర్వహించారు. ఆలయంలో అంతరాలయాలుగా ఉన్న విఘ్నేశ్వరస్వామి వారి ఆలయం, ఆంజనేయస్వామి మూలమూర్తులకు కూడా ఆర్చకులు రాయప్రోలు ప్రసాద్‌శర్మ, విజయ్‌కుమార్ శర్మలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజాధికాలలో పాల్గొన్నారు. సాయంత్రం గీతామందిర్ ప్రాంగణంలో నిర్వహించిన ఉట్టికొట్టే వేడుకలలో కూడా భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు కర్లపూడివాసు, మందడపుశ్రీనివాసరావు దంపతులు పూజాకార్యక్రమాలలో పాల్గొనగా, ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు కొనసాగాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లతో పాటు ప్రసాదవితరణను చేపట్టారు.

శ్రీనిధిలో కృష్ణాష్టమి వేడుకలు : మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో ఉన్న శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడులకను నిర్వహించారు. కరస్పాండెంట్ బట్టాఅంజన బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈవేడుకల్లో చిన్నారులు శ్రీకృష్ణుడు, సత్యభామ, రాధ, గోపికల వేషధారణలతో అలరించారు. శ్రీకృష్ణుడు గోపికలతో వచ్చి ఉట్టికొట్టే వేడుక ఆకర్షించింది. విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియచేయాల్సిన బాద్యత మనందరిపై ఉన్నదని అంజన్‌బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ చందు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## బోనకల్ మండల ఎంఆర్‌పిఎస్ కమిటీ ఎన్నిక

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 06

ఎంఆర్‌పిఎస్ మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షునిగా మంద ఆశోక్ మాదిగ, ఉపాధ్యక్షులుగా మొండితోక వెంకటేశ్వర్లు మాదిగ, ప్రధాన కార్యదర్శిగా మర్రికంటి గంగాధర్ మాదిగ, కార్యదర్శిగా మొండితోక శ్రీనివాస్ మాదిగను ఎన్నుకున్నారు.

మందకృష్ణ మాదిగ ప్రకటించిన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఈనెల 9 నుంచి 22 వరకు జరిగే దీక్షలను విజయవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలకా నాగరాజు మాదిగ కోరారు. ఎంఆర్‌పిఎస్ ఎంఎస్పి జిల్లా ఇంచార్జి యాతాకుల రాజన్న ఆదేశాల మేరకు మండల కమిటీని ప్రకటించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి జిల్లా నాయకులు తాటికొండ వెంకటరత్నం మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు తోటపల్లి చిన్నసైదులు మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బలవంతపు నరసింహా మాదిగ (బీమ్), తాళ్లూరు ప్రకాశం మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## పోలింగ్ స్టేషన్‌లో ఓటర్లు నమోదుకు రిజిస్టర్ తప్పనిసరి...



ముదిగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః

పోలింగ్ స్టేషన్‌లో బీఎల్‌వోలు ఓటర్ల నమోదు ప్రక్రియకు రిజిస్టర్ తప్పనిసరి వినియోగించాలని తహాశీల్దార్ రామారావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బీఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమాన్న నిర్వహించారు. ఈ సందర్బంగా తహాశీల్దార్ మాట్లాడుతూ.... ప్రతి పోలింగ్ స్టేషన్‌లో బిఎల్‌వోలు మరణించిన ఓటర్లను తొలగించే ప్రక్రియతో పాటు 18సంవత్సరాలు నిండిన కొత్త ఓటర్లను నమోదు తప్పనిసరి చేయించాలన్నారు. ఓటర్ల జాబితాలో ఫోటోలు, వివరాల మార్పు ఓటర్లతో నమోదు చేయించాలన్నారు. ఓటర్ లిస్ట్ పెండింగ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపీవో సూర్యనారాయణ, ఆర్ఐ

## తల్లికి అంత్యక్రియలు చేసిన కూతురు



మధిర, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కొడుకులు లేని తల్లికి కూతురు అంత్యక్రియలను నిర్వహించారు. మండల పరిధిలోని ఇల్లూరు గ్రామానికి చెందిన పత్తేపురపు కన్నమ్మ(75) అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. ఈమెకు నలుగురు కుమార్తెలు. కొడుకులు లేకపోవడంతో చిన్న కూతురు అవునూరివెంకటరమణమ్మ తల్లికి తలకొరివిపెట్టి అంత్యక్రియలను నిర్వహించింది.

# నీతిఅయోగ్ యాస్పిరేషనల్ బ్లాక్‌గా గుండాల ఎంపిక





కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - (ప్రభాతవార్త):
గుండాల మండలాన్ని నీతి అయోగ్ యాస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో గుండాల మండలాన్ని యాస్పిరేషనల్ బ్లాక్‌గా ఎంపిక చేసిన సందర్భంగా ఢిల్లీ నుంచి నీతి అయోగ్ సీఈవో సుబ్రహ్మణ్యం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం గుండాల మండల పంచాయతీరాజ్, వైద్య, మహిళా, సంక్షేమ, విద్యా, డీఆర్‌డీఏ, మిషన్ భగీరథ, సాంఘిక సంక్షేమ, వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. గుండఆల మండల అభివృద్ధి కోసం నీతి అయోగ్ యాస్పిరేషన్ బ్లాక్‌గా ఎంపిక చేసినందున సంబంధిత శాఖల అధికారులు పారా మీటర్లు ఇండికేటర్లను తయారు చేయాలని అన్నారు. మండల అభివృద్ధి కోసం నీతి అయోగ్ నేరుగా ప్రధానమంత్రి ఆర్థిక సంఘ నిధులు జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు చెప్పారు. ఆయా శాఖల అధికారులు శాఖల వారీగా చేపట్టాల్సిన 39 అంశాల పారామీటర్లపై మూడు రోజుల్లో నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీపీవో శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో శిరీష, డీపీవో రమాకాంత్, డీడబ్ల్యూవో లెనీనా, ఏడీపీ లాల్‌చంద్‌లు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సమగ్ర శిక్ష జేఏసీ దీక్షకు బీఎస్పీ మద్దతు
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 - (ప్రభాతవార్త):
అరకొర వేతనంతో 14 ఏళ్లుగా విద్యాశాఖలో ఉద్యోగాలు చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం అమలు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా చౌక్ వదనద గత ఆరు రోజులుగా నిరసన దీక్ష చేపడుతున్న విద్యాశాఖలోని సమగ్ర శిక్ష జేఏసీ దీక్షను బుధవారం ఆయన సందర్శించి మద్దతు తెలిపారు. రాష్ట్రం ఏర్పాటు అయితే కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాలు బాగు పడతాయని అనుకుంటే ఇంత వరకు ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, కనీస వేతనం అమలుకాక రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 వేల మంది బోధన, బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, శని గరపు నిరంజన్‌కుమార్, అల్లకొండ శరత్, సందేల సందీప్‌లు పాల్గొన్నారు.

# గృహాలక్ష్మీ పథకం లబ్దిదారులకు రూ. 5లక్షలు ఇవ్వాలి

### సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డిమాండ్

కారేపల్లి, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ గృహాలక్ష్మీ పథకం ద్వారా రూ. 5లక్షలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా సంయుక్త మండలాల కార్యదర్శి గుమ్మడి సందీప్ బుధవారం డిమాండ్ చేశారు. న్యూడెమోక్రసీ ఆద్వర్యంలో న్యూడెమోక్రసీ నేతలు కారేపల్లి మండలం తహాశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సందీప్ మాట్లాడుతూ.... డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని అటుకెక్కించి గృహాలోక్ష్మ పథకాన్ని తీసుకోచ్చారని ఇది కూడా పేదలను మోసం చేసే లక్ష్యంతోనే వచ్చినట్లు ప్రభుత్వ పనితీరు అర్థం అవుతుందని అన్నారు. వేలాది మంది పేదలు గృహాలక్ష్మీ పథకానికి ధరఖాస్తు చేసుకున్నారని బీఆర్ఎస్ పార్టీ వారికే అవకాశం కల్పిస్తారని ధరఖాస్తుదారులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. అధికార పార్టీ స్థానిక ప్రజా ప్రతినిదులకే అప్పచెప్పటం కారణంగా అర్హులకు కాకుండా అనర్హులకి ఇచ్చే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అందుకే తక్షణమే అధికారులు అధికార



పార్టీ నేతలకు లొంగకుండా అర్హులందరికి గృహాలక్ష్మీ కింద రూ. 5లోలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ఎన్‌వీ రాకేష్, నాయకులు లక్ష్మీనరేష్, కోయిల శ్రీను, నాగేష్, వెంకన్న, రామారావు, తదితరులు పాల్గొన్నారు.




## పదవీ విరమణ పొందిన వారికి ఘన సన్మానం

కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - (ప్రభాతవార్త):



సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ విభాగంలో గత నెల 31వ తేదీన పదవీ విరమణ పొందిన జూనియర్ ఇన్‌స్పెక్టర్ దాసరి రామ సుబ్బారావు, సెక్యూరిటీ గార్డు దామెర కుమారస్వామి, ఐటీవల మెడికల్ అన్‌ఫిట్ అయిన గరిగ రాజేశ్వరరావు, గద్దల మారుతమ్మలను ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణా రెడ్డి, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు హాజరై శాలువ కప్పి సత్కరించి వారిని సన్మానించారు. వారి సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ సుద్దాల నరసింగం, సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మోహన్‌రెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, జమ్మే దార్‌లు చంద్రశేఖర్, నారాయణమూర్తి, సెక్యూరిటీ గార్డులు కుమార్, మైన రాజేష్, హాసోక్ రాజు, విజయ్, జనార్ధన్‌రావు, మల్లికార్జున్‌రావులు పాల్గొన్నారు.

## ధర్నాచౌక్‌లో బతుకమ్మలతో నిరసన

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 - (ప్రభాతవార్త):



కొత్తగూడెం కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఆల్ కేడర్ ఉద్యోగస్తులు తమ సమస్య లపై బతుకమ్మ ఆటలు ఆడుతూ నిరసన తెలియజేశారు. ఉద్యోగస్తుల సమస్యలపై ఏఐటీయూసీ కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... తమ గత 20 ఏళ్లుగా కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులుగా స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు, పీహెచ్‌ఎంలు, అకౌంటెంట్ కామ్ డీఈవోలు, పీహెచ్‌సీ, డీఈవోలు, కంటిజెంట్ వర్కర్స్ తదితర ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కాకుండా అతి తక్కువ ఆవేతనంతో పనిచేస్తున్నామని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, శారద, సింధు, ద్వారకానాథ్, వీరన్న, సుశీల, పార్వతి, రాధిక, మేరీ, రాములమ్మ, రాధమ్మలు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాలలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

భద్రాచలం (ప్రభాతవార్త):
నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు ఐటీడీఏ ద్వారా నిర్వహిస్తున్న జాబ్ మేళాలలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటిసిలో నిర్వహించిన జాబ్ మేళాలలో ఆయన పాల్గొని, జాబ్ మేళాకువ వచ్చిన నిరుద్యోగ యువత అభిప్రాయాలను, వారి యొక్క మనోగతాన్ని తెలుసుకొని, ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు చేస్తూ జీవన భృతి పెంపొందించుకోవడానికి ఈ జాబ్ మేళాలు నిర్వహించడం జరిగిందని, తక్కువ వేతనం వస్తుందని ఎవరు నిరుత్సాహ పడకూడదని, ఈ ఉద్యోగం చేసుకుంటూ వారి యొక్క విద్యా అర్హతను బట్టి ప్రయత్నిస్తే తప్పకుండా మీ చదువుకు తగిన ఉద్యోగం లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా ఆదివాసీ గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన యువత యూత్‌గా ఏర్పడి వారు కోరుకున్న రంగాలలో ముఖ్యంగా టెక్నాలజీ, మొబైల్ రిపేరింగ్, కుట్టు శిక్షణ, ఎలక్ట్రీషియన్, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్ సంబంధించిన శిక్షణలు ఇచ్చి వారు స్వతహాగా జీవించడానికి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అలాగే సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకోవడానికి గ్రూపులు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి గ్రూపులో 10 మంది సభ్యుల ఉండాలని వారికి 60 శాతం సబ్సిడీ 10 శాతం బెనిఫిషర్ కంట్రిబ్యూషన్ 30 శాతం బ్యాంకు లోన్ ద్వారా పరిశ్రమలు స్థాపించుకొని వారి కుటుంబాలను పోషించుకోవడమే గాక పదిమందికి ఉపాధి కల్పించడానికి దోహద పడతారని, అటువంటి పథకాల కొరకు గిరిజన యువత ముందుకు రావాలని అన్నారు. కొందరు సాఫ్ట్వేర్ రంగాలలో ఉద్యోగ భృతి కల్పించడానికి, అలాగే టెట్ డిఎస్సీ కోచింగ్ ఇప్పించాలని కోరినందున తప్పకుండా వారికి శిక్షణ ఇప్పిస్తామని, అలాగే జీవనోపాధి కొరకు ఎటువంటి శిక్షణలు ఉన్న విదతల వారీగా శిక్షణ ఇప్పించి ప్రైవేటు, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అందుకు గిరిజన యువత సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలను




పోషించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జనహిత ప్రాంగణంలో జర్నలిస్టుల దినోత్సవం

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
కొత్తగూడెం జనహిత ప్రాంగణంలో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం జర్నలిస్టుల దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆపదలో ఉన్న జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న పలువురు సీనియర్ జర్నలిస్టు పాత్రికేయులకు అందించారు. ఇప్పటి వరకు జీఎస్ఆర్ ట్రస్టు చేసినటువంటి మెగా హెల్త్ క్యాంపులను, మెగా జాబ్ మేళాను, టీబీ పేషెంట్‌లకు న్యూట్రిషన్ కిట్‌లు, వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ, ఫ్రీజర్ బాక్స్, గడప గడపకు వైద్య సేవలు, సమ్మర్‌లో చలివేంద్రాల సేవలను, ట్రాక్టర్ ద్వారా మంచినీటి పంపిణీ, ఆర్టీసీ ప్రాంగణంలో వాటర్ ప్లాంట్ సేవలను, గ్రామీణ యువత ప్రోత్సాహక క్రీడలు, మతాలకు అతీతంగా బతుకమ్మ, సెమీ క్రిస్మస్, ఇఫ్తార్ విందు, సెల్ఫీ విత్ రంగోలి, నిరుద్యోగ యువతకు గ్రంథాలయంలో ఫ్రీ వైఫై, భోజన, టీ వసతుల ఏర్పాటుతో పాటు మహిళా శక్తి అవార్డు, యువశక్తి ప్రోగ్రాం, శ్రామిక శక్తి అవార్డులు, పరీక్షా కిట్‌లతో పాటు పరీక్ష ప్యాడ్‌ల లాంటి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గడల నరసింహారావు, పుదరి శ్యాంకుమార్, మిట్టపల్లి కిరణ్, శర్వా, అశోక్, ఆరెల్లి శ్రీను, మాలోత్ శివ, బోడా హరి,సంపత్, నారాయణ, సాగర్, ఎస్‌వీఎన్ ప్రసాద్, సామంతుల శంకర్‌లు పాల్గొన్నారు.

## గర్భిణులకు సామూహిక సీమంతాలు

**ములకలపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పొగళ్లపల్లి సెక్టార్‌లో సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా అధికారులు బుధవారం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. సీడీపీవో జ్యోతి గర్భిణులకు సీమంతాలు నిర్వహించి గర్భిణులు, బాలింతలకు పోషకాహార వారోత్సవాలపై అవగాహన కల్పించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉండాలంటే పోషకల విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని, క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకుంటే రక్తహీనత లేకుండా తల్లీబిడ్డ క్షేమంగా బలవర్ధకంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పొగళ్లపల్లి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మాధవి, సెక్టార్ అంగన్‌వాడీటీచర్లు, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.



## ఘనంగా కృష్టాష్టమి వేడుకలు

**టేకులపల్లి,ప్రభాతవార్త:**
మండలంలోని గ్రావీటి ప్రీమియర్ పాఠశాలల్లో జన్మాష్టమి వేడుకలు బుధవాం నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాధారణలతో ఆలరించారు. బుడి బుడి అడుగుల కృష్ణులు పాఠశాలల్లోఅ దర్శనమిచ్చారు. చిన్నారులంతా ఐక్యంగా ఉండి ఉట్టి కొట్టారు. చిన్నారులు ఉట్టి కొడుతున్న దృశ్యాలు కనువిందు చేశాయి.కృష్టాష్టమి యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు పాఠశాల చైర్మన్ బోడ పూన్యానాయక్ తెలిపి గోపికమ్మ,కృష్ణుని వేషధారణాలో ఉనన విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మచారి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సుజాత, స్వాతి, సంగీత, నాగమణి, పిఈటి సంధ్య, విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు సుశీల, తౌడోజు తిరుపతి, భాగ్యలక్ష్మి, దివ్య, పుష్ప, అంజలి, పరంగిణి, శిరీష, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సీనియర్ భవన నిర్మాణ కార్మికుడు మల్లేష్ మృతి

**అశ్వాపురం,సెప్టెంబర్06,ప్రభాతవార్త.**
మండలపరిధిలోని మొండికుంటకు చెందిన సీనియర్ భవన నిర్మాణ కార్మికుడు పురమ మల్లేష్ ఆకస్మిక మృతి బాధాకరమని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కమటం వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం మృతుని పార్థివదేహాన్ని సందరిశించి నివాళులు అర్పించి,మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతుడి కుటుంబానికి మొండికుంట భవన నిర్మాణ కార్మికుల సంఘం తరపున 5వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మొండికుంట భవన నిర్మాణ కార్మికసంఘం గౌరవ అధ్యక్షులు చుంచు వీరాలు,అధ్యక్షులు సర్వ కృష్ణ,సహాయ కార్యదర్శులు పసుల ప్రభాకర్,చుంచు కొమరయ్య,దారపు శ్రీను,దేవేందర్,లక్ష్మణ్,జగన్ తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న కొత్వాల

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్‌కాలనీలో జరిగిన వేడుకల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు కుమ్మరికుంట్ల నాగా గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న ఆయన కుమారునిఅభినందించారు. ఈ కార్యక్రమంలో నారకట్ల రాజశేఖర్, షేక్ మదార్, బాషా, సైదులు, కిరణ్, అజిత్, రమేష్, జక్కం శ్రీను, పట్టా బాబు, జగన్నాథ,ం రియాజ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగభద్రత కల్పించాలని దీక్ష

**టేకులపల్లి, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో జెఏసి పిలుపు మేరకు సమగ్ర శిక్షలో టేకులపల్లి మండల కాంట్రాక్టు ఉదోనయగులైన సీఆర్‌పి,ఎంఐఎస్, సిసిఓ, ఐఈఆర్‌పి, మెసెంజర్స్‌లు గత మూడు రోజులుగా దీక్షలలో ఉన్నట్లు టేకులపల్లి మండల అద్యక్షుడు బాదావత్ భాస్కర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సమగ్ర శిక్ష అభియాన్ కింద పనిచేస్తున్న అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి హెల్త్ కార్డులు ఇవ్వాలని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళ సోదరీ మణులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీఎస్ ఏ బాలాజీ, ఎస్ చందర్‌రావు, జి నాగేశ్వరావు, బి. సంద్యరాణి, సీసీఓ బి.గోపాల్‌రావు, మెసెంజర్ బి. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**అశ్వాపురం,సెప్టెంబర్06,ప్రభాతవార్త.**
మండలకేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ ప్రతిమకు పూలమాలలు వేసి ప్రతత్యేక పూజలు నిర్వహించారు.చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఉట్టికొట్టే కార య్రక్రమం నిర్వహించారు.అనంతరం చిన్నారులు చిన్నికృష్ణుని,గోపికల వేషధారణలో ఆడుతూ పాడుతూ అలరించారు.ఈ కార య్రక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడెపూడి వెంక టేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులుదొడ్డరమేష్,సిబ్బంది విజయ,అరుణ,గీ త,మమత, కల్పన ,నాగమ ణి,రుద,గౌతమి,రోజా,కార్తీక,జ్యోతి చిన్నారులు పాల్గొన్నారు.




## పాల్వంచ శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు కృష్ణజన్మాష్టమి వేడుకలు

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**



పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో కృష్ణుడు, గోపిక వేషధారణలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ బ్యాచ్ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దంతెలబోర ఎస్సీ కాలనీలో జనసేన నాయకుల పర్యటన



**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
మండలంలోని బంద్రుగొండ దంతెలబోర ఎస్సీ కాలనీలో జనసేన కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి వేముల కార్తీక్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని వారికి రాబోయే రోజుల్లో అండగా ఉంటానని అన్నారు. వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో కొత్తగూడెంలో జనసేన పోటీ చేస్తున్నందున జనసేనకి ఓట్ వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓలపల్లి రాంబాబు, దుర్గ పాల్గొన్నారు.

## త్రివేణిలో ఘనంగా కృష్ణాష్టమి



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
మండలంలోని త్రివేణి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్ పాల్గొని చిన్ని కృష్ణుడికి పూలమాలతో అలంకరించారు. ఈ సందర్భంగా పిల్లలు కృష్ణుడు, గోపికల వేషదారణలు చూడముచ్చటగా, వీనుల విందుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఆర్‌వో మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్టోబర్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త: తెలంగాణ హైకోర్టు వారు ఇచ్చిన ఉత్తర్వుల్లో భాగంగా 23-5-2023 నాడు ఉత్తర్వుల్లో 1-9-2023న ఎన్నికల ప్రక్రియను వాయిదా వేసి అక్టోబ్ 2023లో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సవరించారు. దానిలో భాగంగా 11-9-2023 నాడు డీవైసీఎల్‌సీ వారు సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని



ప్రతిపాదించారు. 11-9-2023 నాడు జరగబోయే సమావేశంలో సింగరేణి యాజమాన్యం అక్టోబర్ 2023లో సింగరేణిలో రహస్య బ్యాలెట్ పద్దతిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు తేదీని ప్రకటించాలని లేదినో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని, అవసరమైతే సమ్మె నోటీసు కూడా ఇస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, బ్రాంచి కార్యదర్శి మల్లికార్జున్, కార్పోరేట్ బ్రాంచి కార్యదర్శి ఎస్‌వీ రమణమూర్తి, కోశాధికారి సోమయ్య సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ డిమాండ్ చేశారు.



## అపచితులను గ్రామాల్లోకి అనుమతించవద్దు

### - క్రాంతినగర్ గ్రామంలో పర్యటించిన డీఎస్పీసీఐ, ఎస్సైలు

లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త: గొత్తికోయ గ్రామాల్లో అనుమానితులు, అ పచితులు ఎవరినీ అనుమి తవద్దని, అలాంటి వారు ఎవరైనా వస్తే తమకు వెంటనే సమాచారం అందించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. బుధవారం మండలంలోని గట్టుమల్ల పంచాయతీ క్రాంతినగర్‌లో ఆదివాసీ కోయ గ్రామంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఎవరైనా వస్తే వెంటనే తమకు సమాచారం అందిస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తామని అన్నారు. అదే విధంగా గొత్తికోయలను ఎవరైనా బెదిరింపులకు గురి చేసినా తమకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్, ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శ్రీకారం చుట్టారు. మున్సిపాలిటీలోని బర్మాక్యాంపు, ఛమాన్ బస్తీ, వడ్డెర బస్తీ, న్యూ గొల్లగూడెం, మేదరబస్తీ, ప్రగతినగర్, గొల్లగూడెం ప్రాంతాల్లో వనమా సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రజలు వనమాకు బ్రహ్మరథం పట్టారు. కొత్తగూడెం రూపురేఖలు మారుస్తానని, కేసీఆర్ మరలా తనకు టిక్కెట్ ఇచ్చారని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మి, కాసుల వెంకట్, ఎంపి రజాక్, వనచర్ల విమల, అఫ్జల్ ఉన్నీసా బేగం, ధర్మరాజు, పల్లపు లక్ష్మణ్, గుమ్మడెల్లి కల్యాణి, వేముల ప్రసాద్, పరమేష్ యాదవ్, మాచర్ల రాజకుమారి, సత్యనారాయణ చారీ, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా జర్నలిస్టుల దినోత్సవం

పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:



జర్నలిస్టుల దినోత్సవాన్ని పాల్వంచలో తెలంగాణ బహుజన ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించారు. జర్నలిస్టులకు ఘన సన్మానం చేశారు. ఐక్యవేదిక కన్వీనర్ బరగడి దేవదానం, శ్రీపాద సత్యనారాయణ, మంజూర్, నబీ సాహెబ్, చిటికెన మునలయ్య, ఎస్‌డీటీ హుస్సేన్, బుడగం నాగేశ్వరరావు, ఐలయ్యల చేతుల మీదుగా సన్మానం చేశారు. సీనియర్ జర్నలిస్టులు చంద్ర నరసింహారావు, జైనుల్లా బుద్దీన్, వేముల కొండలరావు, తోట శ్రీనివాసరావు, పోటు పుల్లారావు, వీరభద్రం, రజాక్, బర్ల వెంకట్రావ్, రాంచందర్ ఉన్నారు.



## జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వరచారీ



కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వర చారీ బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారిగా వెంకటేశ్వర చారిని నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ముందుగా మర్యాద పూర్వకంగా కలెక్టర్‌కు పుష్పగుచ్చాం అందించి విధుల్లోకి చేరారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లావిద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను నేడు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, సూపరింటెండెంట్ జ్యోతి, సెక్టోరియల్ అధికారులు నాగరాజశేఖర్, ఎస్‌కే సైదులు, అన్నామణి, ఎన్.సతీష్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధికి వంద కోట్లు మంజూరు చేయించిన ఘనత కేసీఆర్, వనమాలదే

### - డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణాభివృద్ధికి రూ.వంద కోట్లు మంజూరు చేయించిన ఘనత సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావులదేనని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరాకాలనీ, హమాలీ కాలనీ, కరకవాగు, సీతారాం పట్నం ప్రాంతాల్లో కొత్వాల పర్యటించారు. ఈ నెల8వ తేదీన శుక్రవారం కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టనున్న పనులను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మురళీ, ఏఈ రాజేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నారకట్ల రాజశేఖర్, కుమ్మరి కుంట్ల నాగ, మదార్, బాషా, సైదులు, బట్టు సురేష్, కన్నరాజు, సలీం పాల్గొన్నారు.

# ఉదయనిధి స్టాలిన్‌కు భారత నాస్తిక సమాజం సంపూర్ణ మద్దతు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త: జిల్లాలోని కొత్తగూడెంలో స్థానిక భారత నాస్తిక సమాజం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భారత నాస్తిక సమాజం కేంద్ర కమిటీ సభ్యులు చార్వాక మాట్లాడుతూ... తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కొడుకు అయిన ప్రస్తుత తమిళనాడు మంత్రివర్గంలో ఉన్న ఉదయనిధి స్టాలిన్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ మధ్య నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ... సనాతన ధర్మం అంటే మనరుషుల్ని విడదీస్తూ సోదరభావాన్ని చంపుతూ అంటరానితనం పేరుతో సాటి మనిషిని దూరంగా పెట్టే ధర్మం అది చంపుతూ అంటరానితనం పేరుతో సాటి మనిషిని దూరంగా పెట్టే ధర్మం అది సనాతన ధర్మం అయినప్పటికీ అవసరం లేదని స్త్రీలకు సమానత్వపు హక్కు లేదని, భర్త చనిపోతే అదే చితిలో భార్య కూడా చనిపోవాలని సతిసహగమనం వంటివి, సమానత్వానికి, సామాజిక న్యాయానికి అడ్డుగా నిలుస్తున్న సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని స్పష్టంగా తెలిపారు. అందువల్లనే సనాతన ధర్మం మలేరియా, డెంగ్యూ వంటిదని దాన్ని నిర్మూలించాలని మాట్లాడిన సందర్భంగా పరమహంస అనే స్వామీజి కత్తితో ఉదయనిధి స్టాలిన్ ఫోటోలు కోస్తూ వీడియో విడుదల చేయడమే కాకుండా ఉదయనిధి స్టాలిన్‌ను చంపి తన తలను తీసుకొచ్చిన వారికి పది కోట్లు రూపాయలు బహుమతిగా ఇస్తానని ప్రకటించడం అప్రజాస్వామికమని అన్నారు. స్టాలిన్‌ను చంపుతానని బెదిరించిన పరమహంస పైన వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకొని అరెస్టు చేయాలని భారత నాస్తిక సమాజం డిమాండ్ చేస్తుంది.

## మహిళా శక్తి ఏంటో నిరూపించాలి

### -రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎలక్షన్ ఇంచార్జి షాహిన

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రాబోవు ఎన్నికల్లో మహిళా శక్తి ఏంటో నిరూపించాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఎలక్షన్ ఇంచార్జి షాహిన పాలఖడ్ తెలిపారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకులతో ముఖ్య సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఎలక్షన్ ఇంచార్జ్ షాహిన, ఖమ్మం పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ అమర్జహాన్ బేగం, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు చేసిందేమి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు గౌరవ మర్యాదలు అందుతాయని, మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు. అనంతరం 32వ డివిజన్‌లో కడపకు తిరుగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి, స్వరూప, పద్మజా రెడ్డి, చంద్రకళ, లక్ష్మి, ఝాన్సీ, పుష్ప, దివ్య, రేణుక, అనూష, ప్రియాంక, అన్ని మండలాల మహిళా అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## డీడబ్ల్యూవోగా ఉపాధికల్పన అధికారిణి విజేత

కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త: మహిళా శిశు సంక్షేమశాఖ అధికారిగా జిల్లా ఉపాధి కల్పన అధికారి వేల్పుల విజేతకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. చిన్నతనం నుంచే చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నూతనంగా సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన విజేత మాట్లాడుతూ... కలెక్టర్ మార్గదర్శకాల మేరకు సిబ్బంది సహకారంతో బాగా పనిచేసి శాఖకు మంచిపేరు ప్రఖ్యాతలు తెస్తానని అన్నారు. తనపై ఎంతో నమ్మకంతో చాలా ప్రధానమైన శాఖ బాధ్యతగా అప్పగించారని అన్నారు. కలెక్టర్‌కు



ధన్యవాదాలు తెలిపారు.



## రెజోనెన్స్ శ్రీ నగర్‌లో వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**
స్దానిక శ్రీ నగర్ కాలనీలోని రెజోనెన్స్ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలో కనువిందు చేసిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. పాఠవాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణిలు మాట్లాడుతూ... భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో భాగమైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న చిన్నారులను, ఉపాద్యాయులను అభినందిస్తూ బాలకృష్ణుని వేషదారణలలో ముద్దు ముద్దు మాటలతో, అల్లరులతో విచ్చేసి ఆ బాల గోపాలాన్ని ఆనందపరిచిన మీరు విజ్ఞానులుగా తీర్చిదిద్దబడాలని ఆ భగవంతున్ని ఆశీర్వాదం అందరికి ఉండాలని కోరుతూ అందరికి శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం ప్రసన్నరావు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చా సుడిగాలి పర్యటన



**ములకలపల్లి, సెప్టెంబరు 6 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. తొలుత మండలంలోని మాధారంలో డయాలసిస్‌తో బాధపడుతున్న కందుకూరి బాబూరావును పరామర్శించి ఆర్ధికసాయం అందించారు. అదేవిధంగా తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో బాధపడుతుండగా చౌటిగూడెం వెళ్లి పరామర్శించారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మూకమామిడిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ పనిముట్లు ప్రారంభించి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, నాయకులు సీతారాములు, పామర్తి వెంకటేశ్వరరావు, పాలకుర్తి ప్రసాద్, ఇనుగంటి రాము, పువ్వాళ్ల మంగపతి, పుష్పాల చందర్‌రావు, ఎంపీటీసీ మెహరామణి, తాటి ప్రవీణ్, సర్పంచ్‌లు సుధీర్, నాగరాజు, రాజేష్, తుర్రం శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథం కలిగి ఉండడం అభినందనీయం



**ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**
కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలును కాటికాపరులను ఖమ్మం త్రీ టౌన్ సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై డి రామునాయక్ అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సంరద్భంగా సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ... నగరం లోని ప్రకాష్‌నగర్, కాల్వఒడ్డు మహాప్రస్దానం వైకుంఠదామాలలో శవాలకు అంత్యక్రియలు నిర్వహించే కాటికాపరులలో సేవా దృక్పథం కలిగి ఉండటం అభినందనీయమని అన్నారు. అనాథ శవాలకు ఉచితంగా అంత్యక్రియలు చేయడం, అనాథ ఆశ్రమలలో పండ్లు పంపిణీ, బిక్షాటన చేసి వారికి అన్నదానం చేశారు. వైకుంఠదామాలలో మరణ నివేదిక పత్రాలు ఉచితంగా పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేయడం ప్రశంసనీయమన్నారు. చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో చేస్తున్న పలు సేవా కార్యక్ర మాలు ఆదర్శప్రాయమని అభినందించారు. ఈ కార్యక్రమంలో కె సైదులు, పడిశాల వీరస్వామి, చుక్కయ్య, కె కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వజ్ఞలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త ః**
వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా డైరెక్టరులన ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమలు మాట్లాడుతూ.... కృష్ణుడు పుట్టినరోజున వేడుకను జరుపుకుంటామని, కృష్ణాష్టమి ప్రాముఖ్యతను తెలిపారు. హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు 8వ అవతారం అని శ్రీకృష్ణుడి జన్మదినమును జన్మాష్టమి లేదా గోకులాష్టమి అని పిలుస్తారని తెలిపారు. కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తాడని అందుకే ఆయనను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తారని తెలిపారు. ఈ సందర్బంగా కృష్ణాష్టమి వేడుకలు పాఠశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె మానస, ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సాధారణ సర్వసభ్య సమావేశం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఖమ్మం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నందు మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సభలో ప్రవేశపెట్టిన 22 అంశాలతో కూడిన ఎజెండాను సభ్యులు ఆమోదించడం జరిగింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కృషితో ఖమ్మం నగర అభివృద్ధిలో భాగంగా ఇంజనీరింగ్, పరిపాలన, నగర ప్రణాళిక, పారిశుద్ధ్యం, ఆరోగ్య వంటి విభాగాలకు సంబందించి ఆమోద ప్రతిపాధనలు, అదే విధంగా కార్పొరేషన్ 60 డివిజన్ల పరిధిలో ఆయా డివిజన్ల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పలు నిర్మాణాభివృద్ధి పనులకు నిధులు, కావాల్సిన మౌళిక సదుపాయాలు, డివిజన్‌లలో నెలకొన్న పలు సమస్యలు, వాటి పరిష్కారానికి కృషి, వంటి పలు కీలక ప్రధాన అంశాలపై చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఎమ్మె ల్సీ తాతా మధుసూ దన్‌రావు, మున్సి పల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయ ర్ ఫాతిమా జోహార ముక్తార్, ఫ్లోర్ లీడర్ కర్నా టి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, అసిస్టెం ట్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి, మేనేజర్ విజయానంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణాలాల్, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మలేరియా, విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు





**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**
స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికలు, రాధ వేషధారణలో అలరించారు. పిల్లనగ్రోవి ఊదుతున్న చిన్ని కృష్ణుని చుట్టూ గోపికలు చేరి నృత్యాలు చేసే సన్నివేశాలు అబ్బురపరిచాయి. చిన్నారులు ఉట్టి కొట్టే వేడుకల్లో ఆనందోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ... శ్రీ కృష్ణాష్టమి వేడుకలు చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నాయన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు నేటితరం విద్యార్ధులకు తెలియజేసేందుకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని సంస్కృతులకు చెందిన వేడుకలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా వివిధ ఆచార వ్యవహారాలు విద్యార్ధులు తెలుసుకునే అవకాశం లభిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్ధుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## జాన్సన్‌కిడ్స్‌లో ఘనంగా క్రిష్ణాష్టమి వేడుక

**ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ః**



స్దానిక జాన్సన్ కిడ్స్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చిన్నారులు చిన్ని కృష్ణుడు, గోపికలు, రాధ వేషధారణలో అలరించారు. పిల్లనగ్రోవి ఊదుతున్న చిన్ని కృష్ణుని చుట్టూ గోపికలు చేరి నృత్యాలు చేసి సన్నివేశాలు అబ్బురపరిచాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సౌభాగ్య మాట్లాడుతూ... శ్రీ కృష్ణాష్టమి చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపిందన్నారు. అన్ని సంస్కృతులకు చెందిన వేడుకలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా వివిధ ఆచార వ్యవహారాల విద్యార్ధులు తెలుసుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అన్ని మతాలకు ప్రభుత్వ సమ ప్రాధాన్యత

**-క్రైస్తవుల సంక్షేమానికి పెద్దపీట**

**-డోర్నకల్ సీఎస్ఐ చర్చిని సందర్శించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06 ః**



అన్ని మతాలకు రాష్ట్ర ప్రభుత్వం సమ ప్రాధాన్యతనిస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో సీఎస్ఐ చర్చిని సందర్శించి పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం బిషప్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. తొలుత ప్రభుత్వ విప్ రేగాకు ఘనంగా స్వాగతంపలికి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. తనకు ప్రభు ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని, ఈ చర్చిలో ఇంతమందిని కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, ఆర్. వెంకటరెడ్డి, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, వట్టం రాంబాబు, ముద్దంగుల కృష్ణ, ఎడ్ల శ్రీను, రమణ, వీరన్నబాబు, నూకారపు రమేష్, వేర్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జ్ఞానం పెంచుకోవాలి

## మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో రిటైర్డ్ ఐఏఎస్ డి. చక్రపాణి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06 :

విద్యార్థులు ప్రతి రోజు న్యూ పేపర్లు చదువాలని, కొత్త విషయాలు తెలుసుకుని జ్ఞానం పెంచుకోవాలని రిటైర్డ్ ఐఏఎస్ డి. చక్రపాణి అన్నారు. ఆయన బుధవారం మణుగూరు లయన్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులలతో పాటు ప్రభుత్వ పాలిటెక్నిక్, శ్రీవిద్యా టెక్నో కాలేజీ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. సమాజిక మాధ్యమాలను సక్రమ మార్గంలో ఉపయోగించుకుని జీవితంలో విజయం సాధించాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందరూ పెంపొందించుకోవాలన్నారు. మంచి పని చేయాలనే ఆలోచన వస్తే వెంటనే చేయాలన్నారు. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయం సాధించాలని, ప్రతి



రోజు కొత్త విషయాలు తెలుసుకుని నోట్ చేసుకోవాలన్నారు. తొలుత విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ యూసఫ్, మణుగూరు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లారిశెట్టి హరిబాబు, అధ్యక్షులు పూర్ణ చందర్‌రావు, అడబాల నాగేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, చింతపల్లి శ్రీరాములు, శ్రీను, వెంకట్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతురాజ్యమే బిఆర్ఎస్ లక్ష్యం - మెచ్చా

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 06, ప్రభాతవార్త

రైతురాజ్యమే బిఆర్ఎస్ లక్ష్యమని, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం అనేక పథకాలను తీసుకువచ్చిందని స్థానిక శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇందిరా క్రాంతి పథం కార్యాలయంలో రైతులకు అద్దెకు ఇచ్చేందుకు అందుబాటులో ఉంచిన వ్యవసాయ పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రంలో రైతు అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పనిచేస్తున్నారని, రైతుల కోసం రైతుబంధు, రైతు భీమా వంటి పథకాలను తీసుకువచ్చారన్నారు. ఐకేపి ఆధ్వర్యంలో వ్యవసాయ పనిముట్లు కొనుగోలు చేసే శక్తి లేని చిన్న, సన్నకారు రైతులకు తక్కువ అద్దెతో రోటోవేటర్లు, తైవాన్ పంపులు, పవర్ స్ప్రేయర్లు, విత్తనాలు నాటే మిషన్లను అందుబాటులో ఉంచారని, ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఈయన వెంట ఎంపిడిఓ అన్నపూర్ణ. మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకరరావు, ఎంపిపి లలిత, జడ్పీటిసి లాలమ్మ, సర్పంచ్ పద్మ, ఎపియం రాంభద్రయ్య, వైస్ ఎంపిపి రామారావు, స్థానిక నాయకులు, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మయ్యా శ్రీనివాసరావుకు ఘన సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06 :



మణుగూరు మండల దళిత జర్నలిస్టుల ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ జర్నలిస్టు మయ్యా శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. మండలంలోని తోగ్గూడెం శ్రీసమ్మక్క సారలమ్మ గుడి వద్ద లక్ష్మీ పంక్షన్ హాల్ నందు జర్నలిస్టుడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకణలో భాగంగా ఐటీఐ ఇన్స్పెక్టర్‌గా రెగ్యులర్ అయ్యింది. అందులో భాగంగా 25 ఏళ్ల ప్రజాతంత్ర, ఆంధ్రభూమి, ప్రజాశక్తి, సాక్షి దినప్రతికల్లో జర్నలిస్టుగా పాత్రికేయ వృత్తిలో తన సేవలు అందజేసినందుకుగాను సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావును పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి జర్నలిస్టులు అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిండిగ వెంకట్, దామల్ల వెంకన్న,వేర్పుల కల్పన, బేతం కిరణ్, బండి రాజయ్య, ఉల్లోజి బాబురావు, కర్లపూడి సతీష్, గుర్రం రాజ్‌కుమార్, నక్కా సురేష్, నక్కా వాసు, వేమూరి రఘు, గంటా శ్రీను, రాజేష్, సీహెచ్. రమేష్, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో ప్రిన్సిపల్ సెక్రటరి ఫైనాన్షియల్ ఆఫీసర్, రంపచోడవరం సబ్ కలెక్టర్ సుభం భన్సన్, అభిషిక్ కిషోర్ ఐఏఎస్, నటరాజ్ గుల్జర్ ఐఏఎస్ (ప్రిన్సిపల్ సెక్రటరి), సునీల్‌కుమార్‌రెడ్డి ఐఎఫ్ఎస్‌లు సాంప్రదాయబద్ధంగా దర్శించుకున్నారు. ముందుగా వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంద ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# నారాయణపురంలో పోషకాహార వారోత్సవాలు

అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని నారాయణపురం సెక్టార్ నారాయణపురం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి మాట్లాడుతూ మంచి పోషకాలతో మంచి ఆరోగ్యం లభిస్తుందని కావున మనకు అందుబాటులో ఉండే పోషక పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంగాల పరిమేష్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి, సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్‌లు ఎస్‌టిఎస్ లక్ష్మి, సుందరి, నాగమణి, సావిత్రి, బి రాధ, రాణి, వెంకటమ్మ, వెంకాయమ్మ, ఆశా కార్యకర్తలు కె లక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# నల్లబ్యాడ్జీలతో పంచాయతీ కార్మికుల నిరసన

దమ్మపేట, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):



మండలంలోని 31 గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్మికులు బుధవారం నల్లబ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలుపుతూనే విధుల్లో హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మిక జెఎసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ఈనెల 24వ తేదీ నుండి మరలా సమ్మెకు పిలుపునిస్తామని అందులో భాగంగా ఈనెల 10వ తేదీ వరకూ నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేస్తూ వార్డు మెంబర్ నుండి ఎమ్మెల్యేల వరకూ ఇళ్ళ ముట్టడి, నిరసన, వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 24వ తేదీ నుండి మంచినీరు, పారిశుద్ద్యం, వీధిలైట్‌లు బంద్ చేసి సమ్మెలో పాల్గొంటామని కార్మికులు తెలిపారు.

# రామారావుపేటలో ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




ప్రభుత్వ ఆర్లగూడెం ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి డా. ఈ. ఉషారాణి, డా .జ్యోతి ఆధ్వర్యంలో మండల పరిదిలోని రామారావుపేట గ్రావ ుంలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిభిరంలో 67 మంది రోగులకు వివిధ రకాల వ్యాధులు, కీళ్ళనొప్పులు, గ్యాస్ట్రిక్ నొప్పులు, జ్వరం, చర్మవ్యాధులు, కిడ్నీలో రాళ్ళు, నీరసం తదితర వ్యాధులకు చికిత్సలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయుర్వేద వైద్యం పట్ల డాక్టర్‌లు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీరభద్రరావు, ఈశ్వరి, ఆషా వర్కర్ సావిత్రి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో బీఎస్ఎన్ఎల్ ఛీఫ్ జనరల్ మేనేజర్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర టెలికాం సర్కిల్ బీఎస్ఎన్ఎల్ ఛీఫ్ జనరల్ మేనేజర్ చాంగటి శ్రీనివాస్ ఐటీఎస్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని అనుబంద ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణగావించారు.

# సెంట్రింగ్ ప్లేట్స్ చోరీ

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఒడ్డుగూడెం గ్రామ శివారు సీతారామా కెనాల్‌లో సిమెంట్ పనులకు ఉపయోగించే సెంట్రింగ్ ప్లేట్లు అపహరణకు గురైనట్లు సైట్ ఇంజనీర్ అయ్యాల సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. వీటి విలువ సుమారు 32 వేలు ఉంటుందన్నారు. ఏఇ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్లున్నట్లు ఎస్సై షాహినా తెలియజేశారు.

# ఏరియర్స్‌ను ఒకే ధఫా చెల్లించాలని ఏఐటీయుసీ ధర్నా

ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త6:



11వ వేజ్ బోర్డుకు సంబందించిన ఏరియర్స్ బకాయిని ఒకే దఫాలో చెల్లించాలని ఏఐటీయుసి అనుబంధ సింగరేణి వర్కర్స్ యునియన్ అధ్వర్యంలో బుధవారం జీఎం కార్యాయలం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగ బ్రాంచీ కార్యదర్శి ఎండీ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ, ఏరియర్స్ రెండి విడతల్లోచెల్లింపు విషమంలో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు.ఈ విషయమై తాము సింగరేణి యాజమాన్యన్ని ప్రశ్నించిన ప్పటికి తమ సంఘ వినతిని ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు.లాభాల్లోని 35శాతం వాటా చెల్లించాలలిన, అలవెన్సులపై ఆదాయపు పన్ను ,ఈ నెల 14 తేదిలోగా ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై అన్ని ఏరియాల జీఎం కార్యాలయల ముందు ధర్నాలు నిర్వహించి జీఎంలకు వినతి పత్రాలను అందజేసినట్లు తెలిపారు.ధర్నా అనుంతంర ఇంచార్జీ జీఎం పంచా శ్రీనువాస్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యమ్రంలో మంచాల వెంకటేశ్వర్లు నూనె శ్రీను,తిరుమల, రవి,ఇబ్రహీం,నర్స య్య,బొల్లెదుల శ్రీను, వద్దశ్రీను,లక్ష్మినారాయణ,సత్యనారాయణ,తదితరు లు పాల్గొన్నారు.

## డిగ్రీ ఇన్సిటెంట్ పరీక్ష కోసం ఫీజు చెల్లించండి


ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త6:



డిగ్రీ అరో సెమిస్టర్‌లో ఒక సబ్జెక్ట్ ఫెయిల్ అయిన డిగ్రీ విద్యార్థులకు చివరి అవకాశంగా ఈ నెల 23న ఇన్సిటెంట్ పరీక్ష రాసేకునేందుకు కాకతీయ యుని వర్సిటీ అవకాశం ఇచ్చినట్లు ఇల్లం దు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు.బుధవారం అమె విలేకర్లతో మాట్లాడుతూ,ఒకటి నుంచి 5 సెమిస్టర్లు పాసై ఆరో సెమిస్టర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ఈ నెల14 తేదిలోగా ఫీజు చెల్లించి ఈ నెల 23న పాల్వంచ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించే ఇన్సిటెంట్ పరీక్షకు హజరుకావాలని విజ్ఞప్తి చేశారు.ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాల న్నారు.పుర్తివివరాలకు కళాశాల కోర్డినేటర్ శేఖర్‌ను సంప్రదించాలన్నారు.

## కామేపల్లిలో భారీ వర్షాలతో కళకళలాడుతున్న పత్తి,వరి పంటలు

కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో రెండు రోజులుగా విస్తారంగా వర్షం కురిసింది.దీంతో పత్తి,వరి పంటలు వచ్చదనంతో కళకళలాడు తున్నాయి.గత 20రోజులుగా వరుణుడు ముఖం చాటు వేయడంతో పంటలు వడలిపోతుండటంతో రైతులు ఆందోళన చెందారు.ఈ క్రమంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణీ కారణంగా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు పంటలకు ప్రాణం పోశాయి.భారీ వర్షాలు కురవడంతో రైతులు,వ్యవసాయ కూలీలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.మండలంలో 41.8 మీ.మీ.వర్షపాతం నమోదు అయింది.వర్షాలతో సాగునీటి వనరులు నీటితో నిండి కళకళలాడుతున్నాయి.ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.ఇక ఖరీఫ్ పంటల సాగుకు ఢోకాలేదని రైతులు బుధవారం పేర్కొన్నారు.

## మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

దమ్మపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్‌లు పేర్కొన్నారు. దమ్మపేట ఎపిజివిబి ఆర్థిక సహకారంతో స్థానిక కాపుల బజార్‌లో గల కుమారి బేబికి కారం మిల్లు, బంజారా కాలనీకి చెందిన గార్లపాటి రాజేశ్వరికి పిండిమిల్లు మంజూరి చేశారు. వీటిని ఎంపిపి, జెడ్పీటిసిలు ప్రారంభించి మాట్లాడుతూ బ్యాంక్ వారు అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వర్‌రావు, వైస్ సర్పంచ్ దారా యుగంధర్, ఐకెపి ఎపిఎం నాగేశ్వరావు, సిసి వెంకటేశ్వరావు, సత్యనారాయణ, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్ర ఆశీర్వాదాలు, పలకరింపులు

కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త



సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య బుధవారం కల్లూరు మండలంలో పర్యటించారు. పెద్దకోరుకొండి గ్రామంలో జరిగిన పెద్దబోయిన మల్లేశ్వరరావు మనుమరాలి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. మాజీ సర్పంచ్ మాదిరాజు జగన్నాథరాజు గృహానికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిపి బీరవల్లి రఘు, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, వైస్ ఎంపిపి బుగ్గి భవాని, మచ్చా హనుమంతరావు, తాళ్ళూరు అచ్చయ్య, సొసైటీ చైర్మన్ లక్ష్మణరావు, నారాయణరావు, జాబిశెట్టి శ్రీనివాసరావు, చీకటి రామారావు, పెద్దబోయిన నారాయణరావు, కె. శ్రీనివాసరావు, కాంతారావు, గంగారపు రాంబాబు, బి. నరసింహారావు, కళ్యాణపు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు నియోజకవర్గం తుది జాబితాలో కామేపల్లి జడ్పీటీసీ ప్రవీణ్‌నాయక్‌పై కాంగ్రెస్ అధిష్టానం ఫోకస్

కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్‌పై కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఫోకస్ పెట్టింది.అందుకు సంబంధిం చినవివరాలు ఇలా ఉన్నాయి.ఇల్లందు నియోజకవర్గం ఎస్టీ రిజర్వుడ్ స్థానం కావడంతో రాష్ట్రంలోనే అత్యధికంగా ఏ నియోజకవర్గానికి రానంతగా 32 దరఖాస్తులు రావడంతో స్కీనింగ్ కమిటీ వడపోత కఠినంగా నిర్వహిం చిన నేపథ్యంలో కామేపల్లి జడ్పీటీసీ బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్‌నాయక్ అభ్యర్థిత్వాన్ని ఏఐసీసీకి పంపించడంలో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీలో చేసిన రయాపూర్ డిక్లరేషన్‌లోని అంశాలను పరిగణలోకి తీసుకున్నట్లు గాంధీభవన్ వర్గాల నుంచి సమాచారం.కాంగ్రెస్ పార్టీలో జిల్లా పరిషత్ సభ్యునిగా గెలవడంతో పాటు, కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్న కామేపల్లి మండలం నుంచి ప్రాతినిధ్యం వహించడం పార్టీ కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొనడం, అధికార పార్టీ నాయకులను దీటుగా ఎదుర్కొనే సామర్థ్యం ఉండడం, పార్టీ సభలను, కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రతి డిక్లరేషన్‌లను నియోజకవర్గ ప్రజలకు చేరవేయడంలో ముందుండడం, జిల్లా పరిషత్ సమావేశాలు, మండల సర్వసభ్య సమావేశాలలో ప్రశ్నించి పనిచేయించుకోగల సామర్థ్యం ఉండడం లాంటి అంశాలు ప్రవీణ్‌నాయక్‌కు అనుకూలంగా మారాయని నిఘా వర్గాలు వెల్లడించాయి.ఎస్టీ సామాజిక వర్గంలో 2 గిరిజన తెగలు ఉండడంతో సమ విభజనలో భాగంగా కోరం కనకయ్య, ప్రవీణ్‌నాయక్ ఇద్దరిలో ఎవరికి టికెట్ వర్తిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది.టికెట్ ఎవ్వరికి వచ్చినా ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.




## ముమ్మరంగా పారిశుధ్య పనులు

ఇల్లెందు రూరల్, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:



ఇల్లెందు మండలంలోని రేపల్లెవాడ గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికులతో ఉప సర్పంచ్ పోటు రవి పర్యవేక్షిస్తూ గ్రామ గ్రామానికి శానిటైజరింగ్ బ్లీచింగ్ పౌండర్ అంటూ వ్యాధులు ప్రబలకుండా ప్రతీ వీధికి చల్లాలని అన్నారు. ఈ రోజుల్లో వచ్చే అంటువ్యాధులను అరికట్టడానికి ప్రతీ రోజు ఒక గ్రామాన్ని ఎంచుకొని గ్రామ గ్రామానికి తిరుగుతూ గ్రామంలో ఉన్నటు వంటి సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ గ్రామస్తులతో మమేకమై వీదిలైట్లు సరిగా ఉన్నాయా లేవా , లేని యెడల వెంటనే తనను సంప్రదిస్తే తక్షణమే సిబ్బందితో కలిసి వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతీ గ్రామానికి ప్రతీ పల్లెకు ప్రభుత్వం చేపట్టినటువంటి అనేక సదుపాయాలు నేరుగా ప్రజల వద్దకు వెళ్లే విధంగా సీఎం కేసీఆర్ ప్రతీ పల్లెకు ప్రతీ గ్రామానికి నేరుగా అందేలా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సిబ్బందులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం రైతులకు రైతుబంధు రైతుబీమా పోడు భూముల పట్టాలు అనేకమందికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతీ గ్రామానికి నెలలో మూడు రోజులు పంచాయతీ పారిశుధ్య కార్మికులు తిరిగి ప్రజలకు కావాల్సినటువంటి సదుపాయాలు వీధిలైట్లు మంచినీరు సమస్యలను తెలుసుకొని ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని పంచాయతీ సెక్రటరీ మోహన్ తెలియజేయడం జరిగింది.

## ఇల్లందు నుంచి బిజేపి తరుపున పోటీకి సురేందర్ దరఖాస్తు

ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్ ప్రభాతవార్త6:



ఇల్లందు అసెంబ్లి స్థానం నుంచి బిజేపి తరుపున పోటి చేసేందుకు అవకాశం ఇవ్వాలని బోడ సురేందర్ నాయక్ బుధవారం బిజేపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు అయన తెలిపారు.ప్రస్తుతం కేంద్రాన్ని పాలిస్తున్న బిజేపిపై దేశ వ్యాప్తింగా ప్రజల నుంచి మంచి అదరణ లబిస్తుందన్నారు.రాష్ట్రంలోసైతం బిజేపి ప్రభుత్వాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.పార్టీ అదేశిస్తే బిజేపి నుంచి ఇల్లందు అభ్యర్ధిగా పోటి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అయన వెంట పట్టణ బిజేపి అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి మండల అధ్యక్షుడు రాంచందర్‌నాయక్,బాలాజీ నాయక్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మెచ్చాకు సమగ్ర శిక్ష ఉద్యోగుల వినతి

అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును కలిసి వారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. దమ్మపేట మండలంలోని తాటిసుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే స్వగృహంలో వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 25వేల మంది ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ అయ్యేంతవరకూ కనీస పనికి కనీస వేతనం ఇస్తూ మినిమం టైంస్కేల్ అమలు చేయాలని, మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180రోజుల ప్రశూతి సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ డిమాండ్‌లను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి దృష్టికి తప్పకుండా తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల సిఆర్‌పిలు, ఎంఐఎస్‌లు, ఐఆర్‌పిలు పాల్గొన్నారు.

# రాజీనామాతో మాకు సంబంధం లేదు

దమ్మపేటరూరల్,సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి తనయురాలు వైయస్ షర్మిలమ్మ పార్టీలోనే చివరి వరకు కొనసాగుతామని, ఆమె ఎటువంటి రాజకీయం నిర్ణయం తీసుకున్నా ఆమెతోనే మా రాజ కీయ జీవితం ఉంటుందని మండల వైయస్సార్ టిపి అధ్యక్షులు నెట్టా రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తనతో పాటుగా ములకలపలిల్ల మండల అధ్యక్షుడు కందుకూరి రాంబాబు తో కలిసి సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం భద్రాద్రి జిల్లా వైయస్సార్‌టిపి అధ్యక్షులు సోయం వీరభద్రం తమను నమ్మించి, అకస్మాత్తుగా వైయస్సార్‌టిపి కి రాజీనామా చేస్తున్నట్లు తమ పేర్లను వాడుకున్నారని, అట్టి ప్రకటనకు తమకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. ఏ ఒక్క నాయకుడి కోసమో వైయస్సార్ టిపి లోకి ఆనాడు రాలేదని, కేవలం రాజశేఖర్‌రెడ్డి మీద అభిమానం, వారి సంక్షేమ పథకాలకు



ఆకర్షితులమై నాడు షర్మిలమ్మ పార్టీలో చేరామని అన్నారు. మహిళా విభాగం మండల కన్వీనర్ కుక్కల సత్యావతి మాట్లాడుతూ పట్వారిగూడెం లో మొదటిసారిగా వైయస్సార్‌టిపి కండువా కప్పుకొని షర్మిలమ్మతో పాదయాత్ర చేశానని, ఆ అక్కసుతోనే నాపై ఎన్నో కుట్రలు స్థానిక నాయకులు చేశారని, నా ఇంటి ప్రహరినీ కూడా కూల్చారని ఆవేధన చెందారు.రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పలువురి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ,పార్టీ గురించి, ప్రణాళికలు చర్చించాలని పిలిచి తానంతట తానుగా వ్యక్తిగతంగా పార్టీకి రాజీనామా చేస్తున్నానని జిల్లా అధ్యక్షుడు సోయం వీరభద్రం ప్రకటించుకోవడం ఆయన వ్యక్తిగత విషయం గా భావించామని, తర్వాతి రోజు చూస్తే రాజీనామాలో మండలంలోని వైయస్సార్‌టిపి కేడర్ మొత్తం పేర్లు ఉన్నాయని, దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కొద్ది రోజులలో హైదరాబాద్ లో పార్టీ అధ్యక్షురాలు షర్మిలమ్మను కలిసి ఇక్కడి విషయాలను మొత్తం ఆమెతో చర్చించదలిచామని మండల అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. షర్మిలమ్మ రాజకీయంగా ఏ నిర్ణయం తీసుకున్నా అందుకు కట్టుబడి షర్మిలమ్మతోనే ప్రయాణం సాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో తెక్కళ్ళ ఏసుపాదం, వంకాయల సూర్యకుమార్, నాగవెంకట దుర్గ, పానం ధర్మయ్య, భానుప్రసాద్, బాబూరావు, తదితరులు ఉన్నారు.




# కేంద్ర పాలనకు వ్యతిరేకంగా సిపిఎం నిరసన

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కె పుల్లయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ భావజాలతో భజపా ముసుకుతో అధికారం చేపట్టిన మోడీ మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆదిమ కాలంనాటి బూజుపట్టిన సాంప్రదాయాలను అమలు చేస్తుందని దుయ్యబట్టారు. వామపక్షాలు, విపక్షాలు ఇండియా కూటమిగా ఏర్పడ్డాయనే అహంకార పూరిత చర్యగా ఇండియా అనే పేరును మార్చి భారత దేశం అని నామకరణం చేయడానికి చూస్తుండటం రాజరిక భావనే తప్ప మరొకరటి కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి బి చిరంజీవి, ముళ్ళగిరి గంగరాజు, తగరం జగన్నాథం, గోవిందు, తగరం నిర్మల, జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే మెచ్చా... మెచ్చా అంటే అభివృద్ధి..!

## -ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:

అభివృద్ధి అంటే మెచ్చా అని... మెచ్చా అంటే అభివృద్ధి అని స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పేర్కొన్నారు. అశ్వారావుపేట మండలంలో మారు ఆరు బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయింపు చేయించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుకు ఎంపిపి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో బిటి రోడ్లు, సిసి రోడ్లు ఎమ్మెల్యే పోయించడం జరిగిందని ఈ క్రమంలో అభివృద్ధి మాంత్రికుడిగా తనదైన ముద్ర వేసుకున్న ఆయన పట్టువీడని



విక్రమార్కుడిలా నిధుల కేటాయింపుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో మండలంలోని నందిపాడు-కొమరంవారిగుంపుకు రూ.80లక్షలతో, నందమూరినగర్-పేటమాలపల్లి కి రూ.2.72కోట్లతో, బిల్లుడు గూడెం-ఆర్అండ్‌బిరోడ్డుకు రూ.1.36కోట్లతో, దిబ్బగూడెం-తాటి నాగులగుంపుల మధ్య 1కిలోమీటర్‌కు గాను రూ. 80లక్షలతో, కోయగుంపు -బిల్లుడు గూడెంల మధ్య రూ.1.19కోట్లతో, మల్లాయిగూడెం-జగన్నాథపురం మధ్య 4.30కిలోమీటర్‌లకు గాను రూ.3.44కోట్లతో బిటి రోడ్లకు నిధులు మంజూరి అయ్యాయని అన్నారు. మొత్తం 13.10కిలోమీటర్‌లకు గాను రూ.10.31కోట్లతో 6 బిటి రోడ్లు మంజూరి చేసినందుకు గాను ఎమ్మెల్యేకు మరొక్కసారి ఎంపిపి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పూసుకుంటలో ఉచిత వైద్యశిబిరం

దమ్మపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:




పట్వారిగూడెం పిహెచ్‌సి పరిధిలోని పూసుకుంట గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి ఆధ్వర్యంలో కొండరెడ్లకు రక్తపరీక్షలు చేసి బిపి, షుగర్, ఎనిమియా పరీక్షలు చేశారు. గర్భిణీలకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. చిన్న పిల్లల ఎత్తు, బరువు, పరీక్ష చేసి మందులు అందజేశారు. అనంతరం వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారం, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, దోమ తెరలు వినియోగించాలని సూచించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే పిహెచ్‌సి పట్వారి గూడెంకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారులు డాక్టర్ మణికంఠరెడ్డి, డాక్టర్ స్పందన, పిహెచ్‌సి డాక్టర్ దివాకర్, హెచ్ఎస్ బషీరుద్దీన్, అమూల్య, సమయ, హెచ్‌ఎ హర్ష, ఎఎన్ఎం లక్ష్మమ్మ, సునీత, ఆశా కార్యకర్త జానకమ్మ, శ్యామల, వాణి పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఎమ్మెల్యే మెచ్చాకు వినతి

దమ్మపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడానికి గాను కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. బుధవారం మండలంలోని తాట సుబ్బన్న గూడెంలో ఎమ్మెల్యేను కలుసుకొని 18వ తేదీ నుండి 22వ తేదీ వరకూ జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై బిఆర్ఎస్ ఎంపిలు ప్రస్తావించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు వెంకటేశ్వరావు, కాంతారావు, రావూరి వీరయ్య, గద్దల రమణయ్య, ముసలయ్య, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కార్మికుడు ఈశ్రమ్ కార్డు తీసుకోవాలి

దమ్మపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



ప్రతీ భవన నిర్మాణ కార్మికుడు ఈశ్రమ్ కార్డును తప్పనిసరిగా తీసుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున పేర్కొన్నారు. బుధవారం మండల పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భవన నిర్మాణ సంక్షేమ మండలిలో సభ్యులుగా చేరి సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి శ్రీను, దండు ఆదినారాయణ, కోకిలంపాటి వెంకటేశ్వర్లు, అనుముల సాయి, సున్నం వినోద్ కుమార్, కోటిలింగం, సత్యనారాయణ, రమేష్, ప్రభాకర్, మాధవరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహావాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# గురుకుల ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి అవార్డులు రావడం పట్ల హర్షం

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాలలో తెలుగు టీజీటీ టీచరుగా పనిచేస్తున్న బి.సుజాతకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. గురుపూజోత్సవ రోజున హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు బహుకరణ కార్యక్రమం తెలంగాణ గిరిజన గురుకుల కార్యదర్శి డాక్టర్ ఇ.నవీన్ నికోలస్ ఐఏఎస్ చేతుల మీదుగా బి.సుజాత అవార్డు తీసుకున్నారు. గత మూడేళ్లకు పైగా తాను బోధించిన తెలుగు సబ్జెక్టులో నూటికి నూరు శాతం ఫలితాలు రావడంతో పాటు, గతేడాది పదవ తరగతి పరీక్షల్లో 11 మందికి 10/10 జిపిఏ మార్కులు విద్యార్ధినిలు సాధించడంతో ఈ టీచర్‌ని ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేయడం జరిగింది. తమ పాఠశాలకు చెందిన తెలుగు టీచర్ బి.సుజాతకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడంతో బుధవారం కళాశాలలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బి.సుజాత టీచర్ మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు సూచనలు, సలహాలు, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్, ఆర్సిఓ డేవిడ్‌రాజ్, ప్రోత్సాహం ఎంతగానో తాను అవార్డు పొందటానికి దోహద పడిందని ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు.



# ప్రలోభాలకు లొంగవద్దు... గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...

## 3వ సారి కేసీఆర్‌ని ముఖ్యమంత్రి పనిచేయాలి

## వైరా మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్





**కారేపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**
కార్యకర్తలు ప్రలోభాలకు లొంగకుండా గెలుపే లక్ష్యంగా పనిచేయాలని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ బుధవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల వైఎస్ ఎన్ గార్డెన్ యందు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశంలో వైరా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిస్వార్ధంగా కల్మషం లేకుండా పనిచేసే వారే నిజమైన కార్యకర్తలని అన్నారు. కార్యకర్తలు నేతలు అలసత్వం వహించవద్దని తప్పుడు నిర్ణయాలకు పాల్పడకుండా పార్టీ కోసం పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 3వసారి ముఖ్యమంత్రిగా కేసిఆర్ గెలిపంచాలని కోరారు. జిల్లాలో 10అసెంబ్లీ స్దానాల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా కార్యకర్తలు పని చేయాలన్నారు. వర్గ విభేదాలకు తావు లేకుండా ఐక్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో పటిష్టమైన నాయకత్వం పనిచేస్తుందని ప్రజల దగ్గరకి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. దేశంలో రైతుల ప్రయోజనం కోసం రూ. లక్ష, కోట్లు వ్యయం చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. సింగరేణి మండలంలో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో తీసుకుపోవడమే ప్రతి ఒక్కరి ధ్యేయమని అన్నారు. జరగబోయే ఎన్నికల్లో బానోతు మదన్‌లాల్ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అనేక రాష్ట్రాలు ప్రజలు కావాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త, ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులందరూ బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి ముచ్చటగా 3వ సారి రాష్ట్ర ముఖ్యమంత్రిని చేయాలని ఆయన అన్నారు. ఎవ్వరికి ఏలాంటి తారతమ్యాలు లేవని మనం బీఆర్ఎస్ కుటుంబమని అంతా కలిసికట్టుగా ఉండి మీ అందరిలో ఒకడిగా ఉంటూ మీకు అండగా ఉంటానని మదన్‌లాల్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరం గడపగడపకు వివరిస్తూ కేసీఆర్ సంక్షేంమాన్ని తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ గెలుపు ధ్యేయంగా ముందుకు పోదామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేందర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, హనుమకొండ రమేష్, తోటకూరి రాంబాబు, ఎంపీటీసీ మూడు జ్యోతి, మోహన్, జడల వెంకటేశ్వర్లు, డి రవీందర్‌గౌడ్, బానోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఎంబిబిఎస్ విద్యార్ధినికి ఆర్ధిక సహాయం

**వైరా, సెప్టెంబర్06, ప్రభాతవార్త:**



ఆర్ధికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్ధులకు లయన్స్‌క్లబ్ వైరా సహాయాన్ని అందిస్తుందని లయన్స్‌క్లబ్ గాట్ అంబాసిడర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వాసవి కళ్యాణ మండపం నందు క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కాపా మురళీకృష్ణ ముసలిమడుగు గ్రామానికి చెందిన తండ్రి లేని దారెల్లి జనిత ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా ఆర్ధికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని డాక్టర్ కాపా మురళీకృష్ణ రూ. 5వేలు, లయన్స్‌క్లబ్ వైరా రూ. 5వేలు, మొత్తం రూ. 10వేలను హాస్టల్ ఖర్చులు, ఇతర అవసరాల నిమిత్తం అందించారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లా డుతూ లయన్ విద్యాట్రస్ట్ ద్వారా పలువురు విద్యార్ధులకు, నిరుద్యోగులకు ఆర్ధిక సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ కోటయ్య, కొమిరిశెట్టి శ్రీధర్, డాక్టర్ హరిత, కొల్లా రాంబాబు, నాళ్ళ నాగేశ్వరరావు, కట్ల సురేష్, వజినే పల్లి చక్రవర్తి, దారెల్లి మదన్మోహన్, డాక్టర్ దారెల్లి వెంకట రామారావు, దారెల్లి జనిత, పి. వీరభద్రం, పి. శివన్నారాయణ, ఎం. చంద్ర శేఖర్, జి. రామకృష్ణ, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాములునాయక్

**వైరా, సెప్టెంబర్06, ప్రభాతవార్త:**
వైరాలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కొణిజర్ల మండలానికి సంబంధించిన 8, వైరా టౌన్‌కి సంబంధించిన 7 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మొత్తం విలువ రూ. 404500లు చెక్కులను ఎమ్మెల్యే రాములునాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములు నాయక్ మాట్లాడుతూ కెసిఆర్‌ని మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని, మరోసారి వైరా నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగం వేయాలని కార్యకర్తలకి పిలుపునిచ్చారు. వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, ఎంపిఇప వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, కొణిజర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏలూరు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బోడపోతుల బాబు, సుడా డైరెక్టర్ బండారి కృష్ణ, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, కౌన్సిలర్లు వనమా విశ్వేశ్వరరావు, ఇమ్మడి రామారావు, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, ఫణితి సురేష్, నందిగామ మనోహర్, వేముల రవి, ఏదునూరి శ్రీనివాసరావు, కర్నాటి హనుమంతరావు, మండల యువజన విభాగం అధ్యక్షులు జవ్వాజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కోదండ రామాలయ వ్యాపార సముదాయ గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాములునాయక్

**వైరా, సెప్టెంబర్06, ప్రభాతవార్త:**



వైరాలో శ్రీకోదండ రామాలయ చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు రాములునాయక్ రామాలయ వ్యాపార సముదాయాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాములునాయక్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రూ. 100116లు ఇస్తున్నా అని అన్నారు. అన్ని మతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద పీఠ వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె. రత్నం, రామాలయ డైరెక్టర్లు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, కౌన్సిలర్ మాదినేని సునీత, కౌన్సిలర్లు ఇమ్మడి రామారావు, వనమా విశ్వేశ్వరరావు, తడికమళ్ళ నాగేశ్వరరావు, షేక్ బీబా, డాక్టర్ కాపా మురళీకృష్ణ, భూమాత కృష్ణమూర్తి, బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, ఏదునూరు శ్రీనివాసరావు, కర్నాటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ జెండా ఎజెండాగా కార్యకర్తలు నడుచుకోవాలి...

### వ్యక్తిగతాలు కాదు.... పార్టీ విధానమే ప్రధానం

### మండల బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు ఉమా శంకర్

**కారేపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీలో పనిచేసి ప్రతి కార్యకర్త నేత పార్టీ జెండాను ఏజెండాగా భావించి పార్టీ ఆదేశానుసారం నడుచుకోవాలని మండల బీఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో బుధవారం జరిగిన ముఖ్య కర్యాకర్తల ప్రజా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వ్యక్తిగత స్వలాభాలు పొందితే మనసులో ఉంచుకోవాలి... గాని బయటకు తెలియపరచవద్దని సున్నితంగా హెచ్చరించారు. అభ్యర్ధి ఎవరైనా పార్టీ విదేయుడుగా పనిచేయాలన్నారు. పార్టీ సమావేశాల్లో మాట్లాడుతున్నప్పుడు వ్యక్తిగతాలను పక్కన పెట్టి పార్టీ విధానాలను తెలిపితే బాగుంటుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం వైరా నియోజకవర్గ అభ్యర్ధిగా బరిలోకి దిగిన బానోత్ మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ శక్తి వంచన లేకుండా అభ్యర్ధి విజయంపైనే పనిచేస్తుందన్నారు.



## న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**వైరా, సెప్టెంబర్06, ప్రభాతవార్త:**



న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడిగాను, చెలికత్తెల వేషధారణలో బుడిబుడి అడుగులతో ముద్దుగొలుపు మాటలతో చూపరులను అలరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉట్టికొట్టే కార్యక్రమంలో బాలకృష్ణులు ఎంతో ఉత్సాహాన్ని ప్రదర్శించి ఉట్టికొట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి. భూమేష్ రావు, డైరెక్టర్ సుమన్ మాట్లాడుతూ శ్రీమహావిష్ణువు యొక్క 8వ అవతారమే శ్రీకృష్ణుడు అని, శ్రీకృష్ణుని యొక్క జన్మదినం రోజు శ్రీకృష్ణాష్టమి పండుగను జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాన్య వ్యక్తిగా నియోజవర్గాన్ని అభివృద్ధి చేశా

**-సీతారామ ప్రాజెక్టు రూపకర్త సీఎం కేసీఆర్**

**-కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



సత్తుపల్లి నియోజకవర్గాన్ని ఏ విధమైనటువంటి మంత్రి పధవిని ఆశించకుండా ఒక సామన్య వ్యక్తిలా నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారలతో అన్ని రంగాలలోను అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. గతంలో సాగు నీటి కోసం రెండు ప్రాజెక్టులు మంజూరు చేయగా, ఒక ప్రాజెక్టు ఆంధ్రాలో కలవగా, మరో ప్రాజెక్టు గాలిలో కలిసిపోయిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర గత పాలకల విధానాన్ని ఎత్తి పొడిచారు. ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చి రైతన్నలకు సాగునీరందించాలని, సీతారామ ప్రాజెక్టు రూప కర్త సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న పంక్షన్ హాలులో 115 మంది లబ్దిదారులకు రూ. 1 కోటి విలువైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అందజేయడం జరిగింది. అనంతరం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ పై విధంగా అన్నారు. నిరుపేదల కుటుంబాలలో వెలుగులు నింపాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ వంటి బృహోత్తర పథకాలు ప్రవేశపెట్టి ఆడబిడ్డలను ఆదుకుంటున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. . చెక్కులతో పాటు ఆడబిడ్డలకు పెళ్లికానుకగా తన సొంత ఖర్చులతో ఎమ్మెల్యే బహుకరించారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఈ ప్రభుత్వంపై కుట్ర పూరితమైన ప్రచారం చేస్తూ నాలుగు ముఠాలుగా ఏర్పడి దొంగ కరపత్రాలతో వస్తున్న కాంగ్రెస్ నాయకుల కుట్రను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సండ్ర లబ్ధి దారులను కోరారు. 50 సంవత్సరాలకు పైగా రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ నాడు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ఆలోచన రాలేదని, ఇప్పుడు వస్తే మీము ఆ పథకాలను అమలు చేస్తామని గొప్పలు చెబుతున్నారని, అలాంటి మాయ మాటలు నమ్మవద్దని అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడు నిత్యం ప్రజల్లో ఉంటూ పని చేస్తున్న వారిని గుర్తించి భవిష్యత్‌లో ఎన్నుకోవాల్సిన బాధ్యత మీ పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, కమిషన్ కోడూరి సుజాత, కౌన్సిలర్‌లు దొడ్డా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, విజయ నిర్మల, షేక్. చాంద్‌పాషా, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, జెడ్పీటీసీ రామారావు, ఎంపిటీసీ పాలకుర్తి సునీత రాజు, ఆర్ఐ జానిమియా, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సండ్రతోనే నియోజక అభివృద్ధి

**కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో మాదిరాజు అన్నంరాజు ఇంటి వద్ద కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిపై చేపట్టనున్న అభివృద్ధి పనుల విషయాలపై పలు విషయాల పట్ల సమీక్షించారు. అభివృద్ధితో గ్రామ స్వరూపాన్ని మార్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యాని మళ్ళీ శాసనసభ్యులుగా గెలిపించుకుని మరలా పట్టం కడతామని గ్రామస్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, కనగాల వెంకటరావు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ఎంపిటిసి చిట్టిబాబు, ఇస్సాకు, మచ్చా హనుమంతరావు, వెంకటేశ్వ రరావు, తాళ్ళూరి అచ్చయ్య, తాళ్ళూరి శ్రీనివాసరావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తాళ్ళూరి శ్రీనివాసరావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వేమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వేమిరెడ్డి రామకోటారెడ్డి, ఇరికి పుల్లయ్య, తాళ్ళూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాల భారతి విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**తల్లాడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త**



స్థానిక బాలభారతి విద్యాలయంలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు వేడుకల్లో బాలకృష్ణుని వేషధారణలు, గోపికల వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అన్ని మతాలకు సంబంధించిన వివిధ పండుగలను పాఠశాలలో నిర్వహించటం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, కెఎస్ఎం విద్యాసంస్థల డైరెక్టర్ కోటగిరి శ్రావణి, పాఠశాల అకడమిక్ ఇంఛార్జి ఎల్. మాధవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాల్మన్ కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ మట్టా

**కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త**

మండల పరిధిలోని తాళ్ళూరు వెంకటాపురం గ్రామంలో బుధవారం జరిగిన కీ.శే. మోదుగు సాల్మన్ దశదిన కర్మకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై సాల్మాన్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోటకూర శేషగిరిరావు, కెవిఆర్, మచ్చా వెంకటేశ్వరరావు, ఇమ్మనేని ప్రసాద్‌రావు, ఏనుగు సత్యంబాబు, బాణవత్ బాలాజీ నాయక్, రాఘవరావు, రామారావు, పుల్లారావు, హరీష్, అంజి, నల్లగట్ల పుల్లయ్య, రేపాకుల రామకృష్ణ, రవి, రాజేష్, గోపి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దకోరుకొండిలో పోషకాహార మాసోత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త**



మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో బుధవారం పోషకాహార మాసోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులు, గర్భిణీ స్త్రీలకు సిడిపిఓ కృష్ణకుమారి పోషకాహారంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ రత్తమ్మ, పర్యవేక్షకులు సుజాత, భవాని, విజయలక్ష్మి, ప్రభావతి, రత్నకుమారి, పద్మ, జ్యోతి, ఆశాలు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## మందా కృష్ణను కలిసిన కాంగ్రెస్ నేత కొండూరు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్టు కోసం ఆశిస్తున్న కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగను మర్యాధ పూర్వకంగా కలిశారు. మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించి ప్రజా సేవ చేయడానికి ఉద్యోగానికి రాజీనామా చేసి వచ్చానని, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా, నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి కృషి చేస్తున్నానని, రానున్న ఎన్నికలలో తనకు మన సమాజిక వర్గంతోపాటు మీరు కూడా తనకు సహాయ, సహకారాలు అందించాలని మందా కృష్ణ మాదిగను కొండూరు కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మందా కృష్ణకు ఈ సందదర్భంగా వివరించారు.




## డీఏవీ స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



శ్రీ కృష్ణుడి జన్మదిన సందర్భంగా సత్తుపల్లి మండలం, బి. గంగారంలోని సాయస్ఫూర్తి డిఎవి స్కూల్ నందు బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ సాయిశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలను శోభాయమానంగా అలంకరించి విద్యార్థినీ, విద్యార్థులచే శ్రీ కృష్ణుడి వర్ణ చిత్రాలు, పౌరాణిక వేషధారణలతో పాఠశాలలో ప్రదర్శించారు. అనంతరం వారు ప్రదర్శించిన శ్రీ కృష్ణుడి లీలలు అనే నాటిక మరియు హైయర్ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుడు భగవద్గీతను సర్వ జగత్‌కు ఉపదేశించి గురువయ్యారని ధర్మాన్ని కాపాడటానికి జీవితాన్ని సైతం అంకితం చేయాలని శ్రీ కృష్ణుడి వ్యక్తిత్వం ద్వారా తెలుసుకోదగిన నీతి అని విద్యార్థినీ, విద్యార్థులకు ప్రిన్సిపల్ శ్రీ సాయిశ్రీ వివరించారు. సాయిస్ఫూర్తి గౌరవ చైర్మన్ , రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, డిఎవి తెలంగాణ జోన్ సి అండ్ డి రీజనల్ ఆఫీసర్ వీఎన్ఎన్‌కె శేషాద్రి, డిఎవి స్కూల్ చైర్మన్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, సాయిస్ఫూర్తి కళాశాల డైరెక్టర్ డా. సిహెచ్. విజయ్ కుమార్ విద్యార్థినీ, విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దశదిన కర్మలకు హాజరైన మాట్ట దంపతులు

**సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



వేంసూరు మండలం, దూళ్లకొత్తూరు గ్రామానికి చెందిన దూళ్ల పుల్లయ్య దశ దిన కార్యక్రమం బుధవారం ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ఆయన సతీమణి డా. మట్టా రాఘమయిలు హాజరై పుల్లయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యమ్రంలో మల్లెల నర్సింహారావు, తోట కిరణ్, టీవి. రామారావు, ధార చెన్నారావు, కలపాల మధు, కలపాల వాసు తదితరులు పాల్గొన్నారు.

**- బసవమ్మకు నివాళులు అర్పించిన మట్టా దంపతులు**

సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామానికి చెందిన బాణాల బసవమ్మ బుధవారం మృతి చెందగా, సమాచారం తెలుసుకున్న జిల్లా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ఆయన సతీమణి డా. మట్టా రాఘమయిలు ఆమె స్వగృహానికి వెళ్లి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. భర్త భాణాల సీతారాములను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట ఐఎన్‌టియూసీ కొత్తగూడెం సింగరేణి ఏరియా కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, ఉప సర్పంచ్ కొలపనేని ధనుంజయ్, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, నరుకుళ్ల శేషగిరి కొంగల సత్యనారాయణ , ఇమ్మినేని ప్రసాద్‌రావు, పాలకుర్తి జయరాజు, ఎన్టీఆర్ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నవల్లిలో ఆరోగ్య వైద్య శిబిరం

**కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వెన్నవల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని సర్పంచ్ కొండపల్లి శ్రీమన్నారాయణ ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు తబస్సుమ్ వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీకర్, ఆరోగ్య కార్యకర్త కృష్ణవేణి, గ్రామ కార్యదర్శి మధు, ఆశ, పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం వర్తింప చేయాలి

## ప్రజాపంథా పాలేరు కార్యదర్శి సివై పుల్లయ్య డిమాండ్

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం వర్తింప చేసి ఇళ్ళు, ఇళ్ళ స్దలాలు ప్రభుత్వం కేటాయించాలని, ఇళ్ళ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.10 లక్షలు నిధులు మంజూర్ చేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కమిటి కార్యదర్శి సివై పుల్లయ్య డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ శ్వేతకు సిపిఐఎంఎల్ ప్రజాపంథా మండల కమిటి ప్రతినిధి బృందం వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా సివై పుల్లయ్య మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు ఇవ్వాలని, గృహలక్ష్మి పథకం కోసం పెట్టిన నామ్స్ లబ్దిదారులకు ఇబ్బందికరంగా మారాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు బందెల వెంకయ్య, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు,



మండల కార్యదర్శి చిర్రా బిక్షం, నాయకులు రాయబారపు యోహన్, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాయబారపు మధు, వెంకటేష్, దాసరి వంశీ, శశి తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన నిత్యావసర ధరలు తగ్గించాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*



పెంచిన నిత్యావసర ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా నాయకడు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. బుధవారం చెరువుమాధారం, నాచేపల్లి, అనాసాగరం, చెన్నారం, రాయగూడెం గ్రామాలలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, దుగ్గి వెంకటేశ్వర్లు, రాసాల కనకయ్య, మారుతి కొండలరావు, శివరాజు, గుత్తా లక్ష్మినర్సయ్య, పోట్ల భాస్కరరావు, ఎస్‌కే నవాబ్, బీరెడ్డి యాకయ్య, సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడుగా హరి శ్రీనివాస్ ఎంపిక

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవంను పురస్కరించుకుని జరిగిన గురుపూజోత్సవం సందర్బంగా నేలకొండపల్లి లోని ఎంపిపిఎస్ సింగారెడ్డిపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి శ్రీనివాస్ ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైనారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికైన హరి శ్రీనివాస్‌కు మంగళవారం ఖమ్మం కలక్టరేట్ నందు అడిషనల్ కలక్టర్ మధుసూదన్‌నాయక్ ప్రశంసా పత్రాన్ని, మెమెంటోను అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ శ్రీరామ్, జిల్లా కామన్ ఎగ్జామ్స్ బోర్డు అధికారి జిఎన్‌విఎస్ నారాయణ, స్దానిక ఎంఇవో రాములు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే, ఉత్తమ



ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న హెడ్మాస్టర్ హరి శ్రీనివాస్‌కు బుధవార ం నేలకొండపల్లి లోని సింగారెడ్డిపాలెం పాఠశాల నందు ఆగ్రామంకు చెందిన పలువురు ప్రముఖులు పూలబొకెను అందచేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్దానిక మాజీ సర్పంచ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ నాయకులు సామాల కోటేశ్వరరావు, పగిడికత్తుల వెంకటేష్, అర్చకుడు నాగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు కాంగ్రేస్ టిక్కెట్ రాయలకు ఇవ్వాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*



పాలేరు అసెంబ్లీ స్దానం టికెట్ టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావుకు కాంగ్రేస్ అధిష్టానం ఇవ్వాలని యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం నేలకొండపల్లి లోని శ్రీసీతారామ ఫంక్షన్‌హల్ నందు జరిగిన పాలేరు నియోజకవర్గం స్దాయి యువజన కాంగ్రేస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తీర్మానం చేసారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు కాంగ్రేస్ కార్యకర్తలకు కష్టకాలంలో అండగా ఉన్నారని, గ్రామాలలో కాంగ్రేస్ పార్టీ బలోపేతం చేసేందుకు ఎంతో కృషి చేసారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రేస్ నాయకులు యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, పగిడిమర్రి అజయ్, మద్ది రాజారెడ్డి, పల్లెబోయిన శ్రీనివాస్, మార్తి కోటి, బాణోత్ నరేష్, ప్రశాంత్, బాలకృష్ణ, పెద్దపాక ముత్తయ్య, విజయ్, సంతోష్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# లోప పోషణ నివారణ మనందరి లక్ష్యం

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :*

పోషణ మాసం సందర్భంగా కామేపల్లి ప్రాజెక్టు పరిధిలోని ముచ్చర్ల, గోవింద్రాల సెక్టార్లలో పోషణ మాసోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీడీపీవో నారపరాజు దయామణి మాట్లాడుతూ.....పిల్లలు, గర్భిణీలు, బాలింతలు విధిగా అంగన్వాడీ కేంద్రాలకు హాజరవుతూ ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని కోరారు.తల్లి బిడ్డల వెయ్యి రోజుల సంరక్షణపై మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, అందులో భాగంగానే సెప్టెంబర్ మాసం పోషణ మాసంగా ప్రకటించి పోషకాహార విలువలు పై అవగాహన కల్పించారు.పోషక వంతమైన ఆహారం, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య భద్రత గురించి ప్రతి ఒక్కరికి సులువుగా అర్దమయ్యే విధంగా తెలిపారు.అంగన్వాడీ సిబ్బంది చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్ధాల గురించి గర్భిణీలకు, చిన్నారులకు వివరించారు.వ్యాధుల భారిన పడకుండా ఉండేందుకు రోగనిరోధక శక్తి కలిగి ఆహార పదార్దాలను నిత్యం తీసుకోవాలని సూచించారు.అందమైన రంగవల్లులతో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.6నెలల నుండి 3సంవత్సరాల పిల్లలకు, కిశోర బాలికలకు,



గర్భిణీలకు, వైద్య శాఖ సమన్వయంతో పలు పరీక్షలు నిర్వహించారు.మొదటి వారంలో ఉన్న కార్యచరణ ప్రకారం పిల్లల ఎత్తు బరువులు స్వయంగా పరిశీలించి లోప పోషణ ఉన్న పిల్లలని వెంటనే స్దానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహించి ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని ప్రాజెక్టు పరిధిలో ఉన్న సూపర్‌వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పొనుగోటి సంపత్, డాక్టర్ ఎన్ చందన, డాక్టర్ శ్రీనివాస్, బ్లాక్ కో ఆర్డినేటర్ ఎస్.రమేష్, గోవింద్రాల సెక్టార్ సూపర్‌వైజర్ బి.వెంకటమ్మ, ముచ్చర్ల సెక్టార్ సూపర్‌వైజర్ ఎం.పార్వతి, రెండు సెక్టార్ పరిధిలో గల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశాలు, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :*



కుటుంబ కలహాలతో యువకుడు పురుగుమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం పింజరమడుగు తండాలో బుధవారం చోటుచేసకుంది.అందుకు సంబందించిన వివరములు స్దానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... జి.మదన్ భార్య పుట్టింటికి వెళ్ళి రాకపోవడంతో మనస్దాపం చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు.దీంతో కుటుంబీకులు 108లో చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.కామేపల్లి 108 అంబులెన్స్‌లో మధన్ కు ఈఎంటి కొండ ప్రాసద్, పైలెట్ రాయల రామారావు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కొరకు ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

# పాదయాత్రని విజయవంతం చేయాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దు లపల్లిలో గురువారం ఉదయం 9గంటలకు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహం నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి బుధవారం తెలిపారు.ఏఐసీసీ ఆదేశాలు టీపీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సూచన మేరకు ఏఐసీసీ అగ్రనేత



రాహుల్‌గాంధీ భారత్ జూడో యాత్ర మొదలుపెట్టి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అట్టి జూడోయాత్రకు సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆరోగ్యంగా ఉండి అభివృద్ధి పథంలో పయనించాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కెప్టెన్ బంజర, కామేపల్లి గ్రామ పంచాయితీల స్దాయిలో పోషణ మాసంను బుధవారం విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోషకాహారం ప్రాముఖ్యతను గర్భిణీలు, బాలింతలకు వారి భర్తలకు ఐసిడిఎస్ కామేపల్లి సర్కిల్ సూపర్‌వైజర్ వి.లలితమ్మ వివరించారు.అనంతరం శ్యామ్ మామ్ పిల్లల ఎత్తు, బరువులను నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో కెప్టెన్ బంజర పాఠశాల హెచ్‌ఎం, అంగన్వాడీ టీచర్లు డి.పాపారాణి, సూరమ్మ, మీరంబి ,కామేపల్లి పంచాయితీలో ఏఎన్ఎం ఉష,ఆశా, అంగన్వాడీ టీచర్లు డి.వసంత, ఎస్.సత్యవతి, వై.జ్ఞానమ్మ, ఏ.నిర్మల, గర్భిణీ, బాలింతలు వారి భర్తలు పాల్గొన్నారు.

# ఏడాదిలోగా రెండో దశ సోలార్ ప్లాంట్లు నిర్మాణం

- దేశవ్యాప్త టెండర్లకు సింగరేణి ఆహ్వానం
- ఈ నెల 25వ తేదీలోపు టెండర్లకు చివరి గడువు
- రూ.1348 కోట్ల అంచనా వ్యయంతో 8 ప్లాంట్ల నిర్మాణం
- సింగరేణి సీఎండీ శ్రీధర్



**కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:** ఏడాదిలోగా సింగరేణిలో రెండో దశ 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్మాణం జరగాలని, దేశవ్యాప్త టెండర్లకు సింగరేణి యాజమాన్యం ఆహ్వానం పలికింది. సంస్థ తన మొదటి దశ సోలార్ ప్లాంట్లను విజయవంతంగా పనిచేస్తూ లాభాలు సాధిస్తున్న నేపధ్యంలో రెండవ దశలో మరో 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేయడానికి గత సోమవారం నాడు దేశ వ్యాప్త టెండర్లకు ఆహ్వానం పలికింది. సింగరేణి వ్యాప్తంగా 8 చోట్ల నిర్మించనున్న ఈ ప్లాంట్ల నిర్మాణ అంచనా వ్యయం రూ.1348 కోట్లు కాగా ఈ నిర్మాణాలను ఏడాదిలోగా పూరినత చేయాల్సి ఉంటుందని సంస్థ తన టెండర్లో పేర్కొంది. ఈ మేరకు బుధవారం సింగరేణి భవన్లో జరిగిన ప్రత్యేక సమీక్షలో ఆయన మాట్లాడారు. ఈ నెల 11వ తేదీన ప్రీ బిడ్ సమావేశం నిర్వహించాలని, ఏజెన్సీల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. సమర్థులైన ఏజెన్సీలకు పనులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికల్లా 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి అయి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలన్నారు. మందమర్రిలో 240 ఎకరాల్లో 37.5 మెగావాట్ల ప్లాంట్, రామగుండం3 ఏరియాలో ఓవర్బర్డెన్ డంప్ పైన, నేలపైన కలిపి 166 ఎకరాల్లో 37 మెగావాట్ల ప్లాంట్, శ్రీరాంపూర్ ఏరియాలో 96 ఎకరాల్లో 27.5 మెగావాట్ల ప్లాంట్ కొత్తగూడెంలో 130 ఎకరాల్లో 32.5 మెగావాట్ల ప్లాంట్, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ప్రాంగణంలో 130 ఎకరాలలో 37.5 మెగావాట్ల ప్లాంట్, ఇల్లెందు ఏరియాలో 55 ఎకరాల్లో 15 మెగావాట్ల ప్లాంట్ భూపాలపల్లిలో 45 ఎకరాల్లో 10 మెగావాట్ల ప్లాంట్, రామగుండం1 ఏరియాలో 13 ఎకరాల్లో ఐదు మెగావాట్ల ప్లాంట్ను ఏర్పాటు చేయనున్నారు. ఈ సమీక్షా సమావేశంలో డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ, సీటీసీ సంజయ్కుమార్ సుర్, చీఫ్ ఓఅండ్ఎం జేఎన్సింగ్, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర జనరల్ మేనేజర్ చినబస్విరెడ్డి, జీఎం సోలార్ జానకీరాం, చీఫ్ ఆఫ్ పవర్ ఎన్వీకేవీ రాజు, జీఎం సివిల్ సూర్యనారాయణ, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, ఏజీఎం ఎఫ్అండ్ఏ సుధాకర్లు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షకుల కోసం దరఖాస్తుల అహ్వానం

**ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్,ప్రభాతవార్త6:** సింగరేణి అధ్వర్యంలో నిర్వహించే వృత్తి శిక్షణ కోర్సులకు శిక్షణ ఇచేందుకు అవసరమైన అర్హత,అనుభవం కలిగిన టైలరింగ్, కంప్యూటర్, బ్యూటీషన్, మగ్గం వంటి వాటికి శిక్షణ ఇచ్చేవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఇల్లందు,టేకులపల్లి ప్రాజెక్టు ప్రభావిత యువతకు సింగరేణి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇచేందుకు యాజమాన్యం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మహిళలకు మూడు నెలల పాటుఉ శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందన్నారు.పదో తరగతి పాసై ఉండాలి,సంబంధిత కోర్సులో సంవత్సరం అనుభవం కలిగి ఉండాలి,సంబంధిత కోర్సులో డిప్లమా సర్టిఫికేట్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడనున్నట్లు తెలిపారు.

## 15న జరిగే టెట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఈ నెల 15న జిల్లాలో జరిగే టెట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ నెల 15న ఉదయం 9:30గంటల నుంచి 12గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2:30గంటల నుంచి 5గంటల వరకు 2వ పేపర్ ఉంటుందని కలెక్టర్ అన్నారు. టెట్ పరీక్షల కోసం జిల్లాలో ఉదయం పరీక్షకు 54, మధ్యాహ్నం పరీక్షకు 45 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు, ఉదయం నిర్వహించే మొదటి పరీక్షకు 12,923మంది అభ్యర్థులు, మధ్యాహ్నం నిర్వహించే 2వ పరీక్షలకు 10,480మంది అభ్యర్థులు హాజరవనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ అమలు చేయనున్నట్లు పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేయనున్నట్లు ఆయన అన్నారు. ప్రశ్నా ప్రతాల తరలింపు పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరం, త్రాగునీటి సౌకర్యం ఉండే విధంగా ఉండాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పరీక్షా కేంద్రాల వద్దకు బస్సులు ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం ప్రహరి గోడల వద్ద సైతం భద్రత, ఎట్టి పరిస్థితుల్లోనూ పేపర్ లీకేజి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

-మణుగూరులో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్06 :** అన్ని వర్గాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో కళ్యాణలక్ష్మి, షాదీబుబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసి మాట్లాడారు. నిరుపేద అడ పడుచులకు క ళ్యాణ లక్ష్మి, షా దీ ము బా ర క్ పథకం వరం అని అన్నారు. మ ణుగూరు మ ండలంలో 40 మందికి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆర్. వెంకటరెడ్డి, సర్పంచులు రజిత, జంపేశ్వరి, జి. కోటేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు. ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## సైబర్ ఆధారిత నేరాల కట్టడికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ విభాగం

-అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో ప్రణాళికలు సిద్ధం చేయాలి

-ఈనెల 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

-సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్



**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:** సైబర్ ఆధారిత నేరాలను మరింత సమర్ధవంతంగా కట్టడి చేసేందుకు ఏర్పాటైన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా నేరాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. హ్యాకింగ్, ఫిషింగ్, సైబర్ భద్రతపై శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధమైన పోలీస్ అధికారులు సైబర్ మోసగాళ్ల ఆటకట్టించేలా ఈ విభాగం పకడ్బందీగా పనిచేస్తుందని తెలిపారు. సైబర్ నేరాలకు పాల్పడేవారిని గుర్తించడం, ఆయా రాష్ట్రాల సహకారంతో పట్టుకోవడం, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, టెలికం ఆపరేటర్ల నోడల్ ఏజెన్సీలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ నేరగాళ్లు కొల్లగొట్టిన డబ్బును స్తంభింప జేయడం, నకిలీ బ్యాంకు ఖాతాలు, తప్పుడు ధృవీకరణ పత్రాలతో ఉన్న ఫోన్ నెంబర్లను గుర్తించి నియంత్రించడం, పలు మార్లు నేరాలకు పాల్పడే అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ నిందితులను గుర్తించి చేధించడం వంటి కీలకమైన పాత్రను సైబర్ సెక్యూరిటీ బ్యూరో విభాగం పోషిస్తుందని తెలిపారు. ఈనెల 9న న్యాయస్థానాల్లో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులతో పాటు భూ తగాదా, చిట్ఫండ్, రోడ్డు ప్రమాద, ఎక్సైజ్, వివాహ, కుటుంబ తగాదాలతో పాటు ట్రాఫిక్ కేసులకు సంబంధించి డ్రంకెన్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ కేసులు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకునేలా చేసే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపధ్యంలో ఎన్నికలకు ముందు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే నిర్వహణ సులభతరంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా క్రిటికల్, వుల్నేరబిలిటీ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో స్పష్టత ఉండాలన్నారు. రాష్ట్ర, జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. రాజకీయ ఘర్షణలకు తావు లేకుండా నిఘా వ్యవస్థ పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు. పోక్సో యాక్ట్, క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో విచారణ వేగవంతం చేసి చార్జ్ షీట్ సకాలంలో దఖలు చేసేలా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

## 2వ షాదిఖానా కోసం భూమి కేటాయించడం పట్ల ముస్లింల హర్షం

-టెండర్ల ప్రక్రియకు శ్రీకారం, హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** ఖమ్మం నడిబొడ్డున సీక్వెల్ పక్కన 1.20 ఎకరాల రూ.40కోట్ల విలువైన భూమిని రెండవ షాదిఖానా నిర్మాణం కోసం కేటాయించడం పట్ల ఖమ్మం ముస్లిలు హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి పువ్వాడ అజయ్కుమార్కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందని, వారి సంక్షేమం ప్రభుత్వ బాధ్యతగా పని చేస్తుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో రెండవ షాదిఖానా నిర్మాణానికి రూ.4కోట్లు కేటాయించి, టెండర్ ప్రక్రియ ప్రారంభం అయిందని, త్వరలోనే నూతన అధునాతన షాదిఖాన నిర్మించి ముస్లింల అవసరార్థం అందజేస్తామని పేర్కొన్నారు. తన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి షాదిఖానాకు సంబంధించిన జీఓను విడుదల చేసిన కేసీఆర్కి, హోం శాఖ మంత్రి మహమూద్ అలీకి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్కి ధన్యవాదాలు తెలిపారు.